News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :243 | ఖమ్మం | మంగళవారం, అక్టోబర్ 6, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్దత ఏర్పడింది

- భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి



## చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

- న్యాయంలో మానవీయ కోణం కీలకం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- న్యాయవ్యవస్థ పనితీరుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- చట్టం అందరికీ అర్థమయ్యేలా ఉండాలని, న్యాయంలో కరుణ కీలకం అని స్పష్టం
- ముగ్గురు హైకోర్టు చీఫ్ జస్టిస్‌లను సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా నియమించిన కేంద్రం

# బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

- సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశం
- అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఫారం-7ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు
- తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి అధికారులకు జారీ
- అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది.
- ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం
- ఫారం-6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు



హైదరాబాద్

ఓట్ల తొలగింపు కోసం బోగస్ ఫారం-7 సమర్పిస్తే చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం-7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, వివరాలు 2లో..



# ఏడాదిన్నరలోగా భూసర్వే పూర్తి

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్షలో మంత్రి పొంగులేటి
- ఎప్పుడో 125 ఏళ్ల క్రితం భూసర్వే జరిగింది
- ఇప్పటికీ భూ సంబంధిత వివాదాలు కొనసాగుతున్నాయి
- భూముల సమగ్ర సర్వేతో భవిష్యత్‌లో ఎలాంటి భూ వివాదాలు తలెత్తవు
- గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి
- అవసరమైతే ఈ అంశంపై రాష్ట్రస్థాయిలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తాం

# రసవత్తరంగా ముక్కోణపు పోరు

- ఈ నెల 9న ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు
- తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలో 10 సంవత్సరాల తర్వాత గుర్తింపు ఎన్నికలు జరుగుతున్నారు
- గెలుపే లక్ష్యంగా కార్మిక సంఘాలు అడుగులు వేస్తున్నాయి
- అధికార కాంగ్రెస్ పార్టీ టీడబ్ల్యూయూకు మద్దతు ప్రకటించడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.




## సింగరేణి కార్మికులకు
# కేంద్రం బోనస్



- సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా
- ఒక్కో ఉద్యోగికీ రూ.1,10,250 బోనస్
- రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది.

హైదరాబాద్

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు వివరాలు 2లో..



## ఇది అస్థిరత యుగం

- కానీ సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది'
- కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- ప్రపంచం ఘర్షణలు, టారిఫ్స్ అస్థిరతతో ఫ్లక్స్ యుగంలోకి వెళ్తోందన్న జైశంకర్
- భారత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటుందని ఆశాభావం
- రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు చర్చలు, దౌత్యమే మార్గమని చెప్పిన విదేశాంగ మంత్రి

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- రాష్ట్రంలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి
- ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్!
- నితిన్‌గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి
- ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.
- ఎల్బీనగర్ ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి
- 5 రోప్‌వే ప్రాజెక్టులకు అనుమతివ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్

తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఆర్?అండ్?బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్?లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందించాలని ఆయన కోరారు. గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్ శివిర్'-2026 కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్-65, 6ం2 లేన్ల విస్తరణ, ఆర్?ఆర్?ఆర్ ఉత్తర--దక్షిణ భాగాలు, వివరాలు 2లో..



## భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్
- గ్లోబల్ గవర్నెన్స్, డిప్లొమాసీలో భారత్ కీలక శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు
- 2027 లో జెనీవాలో నిర్వహించే గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్ భాగస్వామ్యాన్ని కోరిన గై పార్మెలిన్

# రసవత్తరంగా ముక్కోణపు పోరు

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్? ఆర్?టీసీ)లో పది సంవత్సరాల తర్వాత గుర్తింపు ఎన్నికలు జరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన కార్మిక సంఘాలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ముందడుగు వేస్తున్నాయి. ఈ మేరకు పథక రచన చేస్తున్నాయి. దీంతో ఎన్నికల సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈసారి యూనియన్ల మధ్య పోటీ కాకుండా కార్మిక సంఘాలు వేర్వేరు కూటములుగా ఏర్పడటంతో ముక్కోణపు పోరు నెలకొంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వర్కర్స్? యూనియన్? (టీడబ్ల్యూయూ)కు అనూహ్యంగా మద్దతు ప్రకటించింది. దీంతో ఈ ఎన్నికలకు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకొంది. మరోవైపు ప్రధాన సంఘం ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ)కు మద్దతు ప్రకటించిన సీపీఐ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది.




### ప్రతి కార్మికుడికి రెండేసి ఓట్లు

ఈ సంవత్సరం నిర్వహించే ఎన్నికల్లో ప్రతి కార్మికుడికి రెండేసి ఓట్లుంటాయి. ఒకటి రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘానికి కాగా, మరొకటి రీజియన్ స్థాయి గుర్తింపు సంఘానికి ఓటేస్తారు. వామపక్ష పార్టీల కార్మిక సంఘాల అనుబంధ సంఘాలు ఎంప్లాయీస్? యూనియన్? (ఈయూ), స్టాఫ్? వర్కర్స్? యూనియన్? (ఎస్?డబ్ల్యూఎఫ్?) వేర్వేరు కూటముల్లో ఉన్నాయి. ఈయూతో తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) జట్టు కట్టాయి. ఈ కూటమి నుంచి రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘానికి ఈయూ పోటీపడుతోంది.

### మొత్తం 11 రీజియన్లు

ఆర్టీసీలో మొత్తం 11 రీజియన్లు ఉన్నాయి. వీటిలో వరంగల్?, ఖమ్మం రీజియన్?లలో ఎన్?ఎంయూ, మిగిలిన తొమ్మిది రీజియన్లలో గుర్తింపు సంఘం కోసం టీఎంయూ ఈ కూటమి నుంచి బరిలో నిలిచింది. సీఐటీయూ అనుబంధ ఎస్‌డబ్ల్యూఎఫ్ తెలంగాణ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ)తో జట్టు కట్టింది. టీడబ్ల్యూయూ రాష్ట్ర స్థాయితో పాటు తొమ్మిది రీజియన్?లలో పోటీ చేస్తోంది. నల్గొండ, ఖమ్మం రీజియన్లలో ఎస్‌డబ్ల్యూఎఫ్‌కు మద్దతు ఇస్తోంది. టీజేఎంయూ, బహుజన వర్కర్స్ యూనియన్ మరో కూటమిగా ఏర్పడ్డాయి.

### చివరిసారిగా 2016లో ఎన్నికలు

గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు చివరిసారిగా 2016లో జరిగాయి. అప్పట్లో టీఎంయూ ఎన్నికవగా 2019లో గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో 37 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నెల 9న ఉదయం 5 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్? నిర్వహించనున్నారు. 14, 15 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటును ఉపయోగించుకోవచ్చు. 17న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

### గుర్తింపు ప్రక్రియ ఎలా ఉంటుంది?

ఆర్టీ?సీలో అనేక కార్మిక యూనియన్లు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన వాటిని మాత్రమే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు పొందిన యూనియన్లు రీజియన్, రాష్ట్ర స్థాయిల్లో పని చేస్తాయి. ఈ రెండింటి ఎన్నికలకు కూడా వేర్వేరు బ్యాలెట్ పత్రాలను ఉపయోగిస్తారు.

### ఆర్టీసీ సంఘాల ఎన్నికల పూర్తి షెడ్యూల్ ఇదే

సెప్టెంబర్ 18 : ఎన్నికల షెడ్యూల్ విడుదల
సెప్టెంబర్ 21 : ఎన్నికల్లో పోటీ చేయడానికి సంఘాల సమ్మతి
సెప్టెంబర్ 22 : యూనియన్లకు ఓటర్ ?లిస్ట్ అందించడంతో పాటు అభ్యంతరాల స్వీకరణ ప్రారంభం
సెప్టెంబర్ 24 : ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు దాఖలు చేసే గడువు
సెప్టెంబర్ 25 : సంఘాలకు తుది ఓటర్ల జాబితా అందజేత
సెప్టెంబర్ 26 : యూనియన్లకు ఎన్నికల గుర్తుల కేటాయింపు, రిటర్నింగ్ అధికారికి తుది ఓటర్ల జాబితా అప్పగింత
సెప్టెంబర్ 29 : యూనియన్లకు నమూనా బ్యాలెట్ పత్రాల సమర్పణ
అక్టోబర్ 09 : ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
అక్టోబర్ 14, 15 : పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్
అక్టోబర్ 17 : ఫలితాల వెల్లడి

# బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

-మొదటిపేజీ తరువాయి

చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం-7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం-6 ఇతర అప్లికేషన్‌లలో కూడా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు ఎల్లుండితో ముగియనుంది. సర్‌లో భాగంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్ ఫారం-7 పత్రాలు లభించాయి. హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ పరిధిలో పత్రాలు లభించాయని సుదర్శన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు.

హైదరాబాద్ బహదూర్‌పుర నియోజకవర్గంలో ప్రింటెడ్? పారం-7 పత్రాలు శుక్రవారం దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్ నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్? చేస్తున్నారు. బీఎల్?వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది.

ఫారం-6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అదే ఫారం-8 ను వినియోగించి అడ్రస్?లో మార్పులు, పేర్లలో తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంది. అయితే ఫలానా వ్యక్తి ఓటును తొలగించాలని దరఖాస్తు చేసుకోవాంటే ఫారం-7ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. సంబంధిత ఓటరుపై అనుమానం కలిగినా, అది నకిలీ ఓటు లేదా డూప్లికేట్? ఓటు అని సందేహం కలిగినా, సంబంధిత ఓటరు మృతి చెందినా, వ్యక్తులు సంబంధిత చిరునామాలో లేకపోయినా ఇలా అనేక కారణాలతో ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.



### 29 వేల దరఖాస్తులు

ఇక్కడి లభించిన వాటిలో తొలగించాల్సిన ఓటరు వివరాలను ఫారం-7లో ప్రింట్? చేసి వాటిని కట్టలు కట్టలుగా తెచ్చి బీఎల్?వోలకు ఇస్తుండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవగాహన ఉన్న బీఎల్?వోలు ఎవరూ ఇలాంటి ప్రింటెడ్? పారాలను తీసుకోరు. ఈ విషయం తెలియని వారు స్వీకరించి ముందుకువెళ్లే అవకాశం ఉంది. అలా జరగడంతోనే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గ్రేటర్? హైదరాబాద్? పరిధిలోని ఈ తరహా ఘటనలు బయటకు వస్తుండటంతో ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. ముషీరాబాద్? నియోజకవర్గంలో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారులో తెలంగాణలో ఇప్పటి వరకు ఫలానా వారి ఓట్లను తొలగించాలంటూ ఎన్నికల అధికారులకు దాదాపుగా 29 వేల దరఖాస్తులు అందాయి. దీంతో తప్పుడు ఫారాలు సమర్పిస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఈవో ఆదేశించారు.

### సీపీకి టీపీసీసీ ఫిర్యాదు

ఓటర్ల జాబితా నుంచి నిజమైన ఓటర్ల పేర్ల తొలగింపునకు ప్రీ-ఫిల్డ్ ఫారం-7 దరఖాస్తుల కుట్రపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్‌కు టీపీసీసీ ఫిర్యాదు చేసింది. టీపీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, సభ్యులు ఫిర్యాదు చేశారు. ముషీరాబాద్, బహదూర్‌పురా, గోషా మహల్ నియోజకవర్గాల్లో ఒకే తరహా ఘటనలు జరిగాయని ఆరోపించారు. ప్రీ-ఫిల్డ్ ఫారం-7లను ఎవరు తయారు చేశారు, ఎక్కడ ప్రింట్ చేశారు, ఎవరు పంపిణీ చేశారు? అనే దానిపై దర్యాప్తు చేయాలని కోరారు. ఓటర్ల వ్యక్తిగత ఎన్నికల సమాచారాన్ని ఎక్కడి నుంచి సేకరించారో తేల్చాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం పాత్రపైనా కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమైతే రాజకీయ హోదాతో సంబంధం లేకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# హైదరాబాద్ - పనాజీ కారిడార్‌లో కీలక అడుగు
# మహబూబ్‌నగర్ టూ రాయచూర్ 4 లైన్ల రోడ్డు రెడీ!

మహబూబ్‌నగర్ టూ రాయచూర్ మార్గం నాలుగు లేన్ల రహదారిగా విస్తరించనుంది. దీనివల్ల ప్రయాణికులు మహబూబ్‌నగర్ నుంచి రాయచూర్‌కు కేవలం ఒక గంటలోపే తమ గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతారు. ఈ మార్గం హైదరాబాద్ - గోవా (పనాజీ) సెక్షన్ పరిధిలో మహబూబ్?నగర్? టూ రాయచూర్? (ఎన్?హెచ్?-167) ఒక కీలకమైన మార్గం. మొదట్లో ఇది సింగిల్ లేన్ రోడ్డుగా ఉండేది. కానీ 2012లో దీనికి జాతీయ రహదారి హోదా లభించింది. అప్పుడు కేంద్రం దీనిని 100 అడుగుల వెడల్పుతో రెండు లేన్ల రహదారిగా విస్తరించడానికి నిధులు మంజూరు చేసింది. 2013 నుంచి 2015 మధ్య ఆ విస్తరణ పనులు జరిగాయి.

### గోవా వెళ్లడానికి ఇది ప్రధాన మార్గం

గోవాకు వెళ్లడానికి మూడు ప్రధాన మార్గాలు ఉన్నప్పటికీ, పర్యాటకులు ఎక్కువగా హైదరాబాద్-మహబూబ్‌నగర్-రాయచూర్ మార్గాన్నే ఎంచుకుంటారు. గోకర్ణ, మురుడేశ్వర్, హుబ్లీ, విజయపుర వంటి ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ప్రయాణికులు ఇదే మార్గాన్ని ఉపయోగిస్తారు. పెరుగుతున్న వాహనాల రద్దీ, ప్రమాదాల దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది నాలుగు లేన్ల విస్తరణ ప్రాజెక్ట్ కోసం రూ.2,500 కోట్లు విడుదల చేసింది. రూ.2,278.38 కోట్ల విలువైన టెండర్ ఖరారై, ఒక సంస్థకు కాంట్రాక్ట్ అప్పగించింది. ప్రస్తుతం ఈ రహదారిని అత్యాధునిక పద్ధతులతో మొత్తం 200 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో తమ వ్యవసాయ భూములు, ఇళ్లను కోల్పోయిన 850 మంది నిర్వాసితులకు రూ.123 కోట్ల పరిహారం చెల్లించారు.



### 80.01 కి.మీ పొడవు రహదారి

మహబూబ్‌నగర్‌లో 80.01 కిలోమీటర్ల పొడవైన రహదారిని నిర్మిస్తున్నారు. ఇది పాలమూరు యూనివర్సిటీ (పీయూ) నుంచి ప్రారంభమై మన్యంకొండ, దేవరకద్ర, మరికల్, జక్లేర్, మక్తల్, మగనూరు మీదుగా గూడెబల్లూరు వరకు విస్తరించి ఉంటుంది. ప్రతి 20 మీ.లకు ఒకచోట ఇప్పుడున్న రెండు వరుసల రోడ్డుకు మధ్యలో పీసీఎల్ (ప్రపోజ్డ్ సెంటర్ లైన్) మార్క్ వేస్తూ ఇరువైపులా ముళ్లచెట్లు, పొదలను తొలగిస్తున్నారు. బాగ్‌మార్‌సాట్ మలుపు నుంచి దేవరకద్ర వరకు, దేవరకద్ర నుంచి మరికల్ వరకు ఉన్న మార్గాల్లో దాదాపు నిర్మాణ పనులు చాలా వరకు పూర్తయ్యాయి. మరికల్ నుంచి మగనూర్ మధ్య పలుచోట్ల మట్టి తవ్వకం, కంకర పరిచే పనులు ప్రారంభమయ్యాయి. 2027 చివరి నాటికి ఈ రహదారిని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రణాళిక రూపొందించారు.

## ఏడాదిన్నరలోగా భూసర్వే పూర్తి

నిర్మల్: రాష్ట్రంలో భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో చేపట్టిన సర్వేను ఏడాదిన్నరలోగా ప్రతీగ్రామంలో పూర్తిచేసే దిశగా చర్యలు చేపడుతున్నామని, ప్రతీ భూ కమతానికి భూధార్ నంబర్ కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నిర్మల్ జిల్లాకేంద్రంలో సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ కలెక్టర్లు, అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఎప్పుడో 125 ఏళ్ల క్రితం భూసర్వే జరిగిందని, ఇప్పటికీ భూ సంబంధిత వివాదాలు కొనసాగుతున్నాయన్నారు.

భూముల సమగ్ర సర్వేతో భవిష్యత్‌లో ఎలాంటి భూ వివాదాలు తలెత్తవని చెప్పారు. ఇందుకు సంబంధించిన సర్వే పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించి, తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అటవీ సంబంధిత సమస్యల కారణంగా ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోకుండా, పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని సూచించారు. అవసరమైతే ఈ అంశంపై రాష్ట్రస్థాయిలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై మంత్రి సీరియస్ అయ్యారు. సమావేశంలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేశ్‌కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ.గౌతమ్, నిర్మల్, ఆదిలాబాద్, కుమురంభీమ్ జిల్లాల కలెక్టర్లు భవేశ్ మిశ్రా, రాజర్షిషా, హరిత, ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్, ముధోల్, బోథ్, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పాల్వాయి హరీశ్‌బాబు, ఐటీడీఏ పీవో మంద మకరందు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి



-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్-అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే అంశాలపై చర్చించారు. హైదరాబాద్--శ్రీశైలం ఎన్?హెచ్?? -765పై ఎలివేటెడ్ కారిడార్ కోసం విజ్ఞప్తి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎన్‌హెచ్ - 65లో ఎల్‌బీనగర్--మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్లతో సహా ఆరు (6ం2) లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఎక్కువగా నిర్మాణాలు ఉన్న ప్రాంతాల్లో ఆర్‌ఈ వాల్‌కు బదులుగా వయాడక్ట్ విధానంలో నిర్మాణం చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని నితిన్? గడ్కరీకి కోమటిరెడ్డి వివరించారు.

### 5 రోప్‌వే ప్రాజెక్టులకు అనుమతివ్వాలని విజ్ఞప్తి

మియాపూర్ -ఎల్బీనగర్ మెట్రో రైలు కారిడార్‌ను రెండో దశలో హయత్‌నగర్ వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, మెట్రోతో సమన్వయం ఉండేలా డబుల్?డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు 2026--27 వార్షిక ప్రణాళికలో చోటు కల్పించి మంజూరు చేయాలని గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. తెలంగాణలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు పర్వతమాల పథకం కింద రూ.1,230 కోట్ల అంచనా వ్యయంతో ఐదు రోప్‌వే ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, నల్గొండ హనుమాన్ హిల్, నాగార్జునసాగర్--నాగార్జునకొండ, పెద్దపల్లి జిల్లా మంథని రామగిరి కోట, నిజామాబాద్ కిల్లా రామాలయం ప్రాంతాల్లో ఈ రోప్‌వేలను ప్రతిపాదించినట్లు తెలిపారు.

### అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

తెలంగాణ-- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే హైదరాబాద్--విజయవాడ--మచిలీపట్నం ఎన్?హెచ్? - 65ను ఆరు(6ం2) లేన్లుగా విస్తరించే ప్రాజెక్టును వేగవంతం చేయాలని మంత్రి కోమటి రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సీఆర్‌ఐఎఫ్ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 511.68 కి.మి. పొడవుతో చేపట్టనున్న ఈ పనులకు రూ.1,227.75 కోట్ల అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన ఈ పనులు రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలకమని, వీటిని పరిశీలించి 2026--27 సీఆర్.ఐఎఫ్ పథకం కింద మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.

### గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు డీపీఆర్ వేగవంతా చేయాలి

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డులోని ఉత్తర భాగానికి ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదం త్వరగా ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. సంగారెడ్డి--నర్సాపూర్--తూప్రాన్--గజ్వేల్--జగదేవ్‌పూర్--భువనగిరి--చౌటుప్పల్ మార్గంలో 161.518 కి.మీ. మేర నిర్మించనున్న ట్రిబుల్ ఆర్ ఉత్తర భాగానికి భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా భూములకు అవార్డులు ఆమోదమయ్యాయని, ఎన్.హెచ్.ఏఐ టెండర్లు కూడా ఆహ్వానించినందున వీలైనంత త్వరగా ఆర్థిక, కేబినెట్ ఆమోదాలు ఇవ్వాలని కోరారు.

## సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్

-మొదటిపేజీ తరువాయి



మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. "రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయమైనది. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామి"

### సింగరేణికి ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేయాలి

దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్? రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్?లో ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సింగరేణికి ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా, దీపావళి సుభాకాంక్షలను కిషన్? రెడ్డి తెలియజేశారు.

## రాజ్యాంగం ఇచ్చిన హక్కును కాలరస్తున్న మోడీ

- ఓట్లు తొలగించడం అంటే రాజ్యాంగంపై దాడే,
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజాగౌడ్,



**అక్టోబర్ 05 సీ కే న్యూస్ చేగుంట:**మూకుమ్మడిగా ఓట్లు తొలగించే అధికారం ఎవడికీ లేదు. అని అలాంటి దుర్మార్గపు చర్యను ఏ ప్రజాస్వామ్యవాది సమర్థించబోరని అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజాగౌడ్ అన్నారు.
ఓటును తొలగించడం అంటే శరీరం నుంచి ఆత్మను పెకిలించి వేయడమే అని ఓట్లు తొలగిస్తే ఈ దేశంలో రెండు రకాల పౌరులు పుడతారు అని జూకంటి రాజాగౌడ్ పేర్కొన్నారు.ఓటు ఉన్నవాడు పౌరుడు, ఓటు లేనివాడు బానిస! ఇదేనా ప్రజాస్వామ్యం? అని రాజా గౌడ్ ఈ సందర్భంగా ప్రశ్నించారు ఓటరు జాబితా నుంచి పౌరుల ఓట్లను మూకుమ్మడిగా తొలగించడం అంటే నేరుగా రాజ్యాంగం గుండెలపై కత్తితో పొడవడమేనని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజా గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు."ఓటరు జాబితా నుంచి లక్షల మంది పౌరుల ఓట్లను గుంపుగా తొలగించి, ఓటు హక్కును నిరాకరించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అని ఇలా చేయడానికి ఈ దేశంలో ఏ అధికారికీ, ఏ వ్యక్తికీ అధికారం లేదు అని రాజాగౌడ్ పేర్కొన్నారురాజ్యాంగం పౌరులను 'ఓటు ఉన్నవారు, ఓటు లేనివారు' అని రెండు వర్గాలుగా విడగొట్టలేదు. లక్షలకొద్దీ ఓట్లను తొలగించి సొంత దేశంలోనే పౌరులను రెండో తరగతి పౌరులుగా మార్చే ఏ ప్రక్రియ అయినా చట్టవిరుదద్ధం అని అది రాజ్యాంగ హృదయంపై దాడిగా జూకంటి రాజా గౌడ్ అభివర్ణించారు.
"ఇలా మూకుమ్మడిగా ఓట్లను తొలగించడం అంటే ఆర్టికల్ 14 (సమానత్వపు హక్కు), ఆర్టికల్ 326 (ఎన్నికల్లో ఓటు వేసే హక్కు)లను కాలరాయడమే అని భారత పౌరసత్వం ప్రకారం ఓటు హక్కును, ఓటరు జాబితాలో పేరును పౌరుడి నుంచి ఎవరూ వేరు చేయలేరు అని అలా చేస్తే అది శరీరం నుంచి ఆత్మను వేరుచేయడమే అని జూకంటి రాజా గౌడ్ పేర్కొన్నారు."ఈ ఓటు హక్కు ఊరికే రాలేదు! మన పూర్వీకులు సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాటం చేసి, ఎన్నో త్యాగాలు చేస్తే వచ్చిన హక్కు ఇది. ఆర్టికల్ 326ను మార్చడం ఎవరి తరమూ కాదు అని జూకంటే రాజాగౌడ్ పేర్కొన్నారు అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైంది

- మండలమాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులగుగులోతుకృష్ణ నాయక్



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** ఇది ఏలినో ప్రభావం కాదు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ అన్నారు
హుజూర్నగర్ నియోజకవర్గ పరిసర ప్రాంతాల రైతాంగానికి నడ్డి విరిసిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో రైతుని రాజుగా చేయాలని రైతుని గుండెల్లో పెట్టుకొని చూసిన కెసిఆర్ ప్రభుత్వం ఈరోజు హుజూర్నగర్ పరిసర ప్రాంతంలో నోటి కాడికి వచ్చిన పంట పొలాలు ఎండిపోతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు కనీసం 6:00 రాని కరెంటు గత ప్రభుత్వంలో 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇచ్చి రైతుల ఆదుకున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్ట పరిధిలో గత ప్రభుత్వంలో 510 అడుగుల ఉండగా చివరి భూమి ఒక ఇంచు ఎండకుండా సుదీర్ఘంగా 17 పంటలకి నీళ్లు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు హుజూర్నగర్ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా గెలిచి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యత వహిస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి ప్రస్తుతం నాగార్జునసాగర్ లో 537 అడుగులు ఉన్నా కూడా కనీసం సొంత నియోజకవర్గానికి తాగునీరు గాని సాగునీరు గాని అందించుకో పోవడం చాలా దౌర్భాగ్యం పరిస్థితి ఉత్తంకుమార్ రెడ్డి తక్షణమే నీటిపారుదల శాఖ మంత్రికిరాజీనామా చేయి గత ప్రభుత్వంలో రైతంగానే ఎలాంటి ఇబ్బంది లేకుండా చివరి గుంట దాకా నీళ్లు అందించడం జరిగింది ఇవ్వాళ నువ్వు ఎందుకు ఇవ్వలేకపోతున్నావు రాష్ట్రంలో రైతాంగానికి అనేక రకమైన ఇబ్బందులు కనీసం రైతుబంధు కూడా మూడు సార్లు ఎగ గొట్టిన కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలే బుద్ధి చెప్తారు ఈసారి ఎలక్షన్ ఏది వచ్చిన బి.ఆర్ యస్ గెలవడం ఖాయం హర్ష వ్యక్తం చేశారు

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యంపౌష్టికాహారం తిందాం- ఆరోగ్యంగా ఉందాం




**అంగన్వాడి సిడిపిఓ ప్రత్యేక అధికారి పార్వతి**

**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
గర్భిణ స్త్రీ లు బాలింతలు పిల్లలు ప్రతి రోజు తగు పాళ్ళలో పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చునని ఐసిడిఎస్ హుజూర్నగర్ ప్రాజెక్ట్ సిడిపిఓ-ఇా. పార్వతి అన్నారు. తొమ్మిదవ జాతీయ పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా కీతవారిగూడెం సెక్టార్ పరిధిలో వెలిదండ గ్రామ రైతు వేదిక వద్ద ఈరోజు తొమ్మిదవ జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీ లు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికహారం అందించటం తో పాటు,ప్రీ స్కూల్ విద్యను కూడా అందిస్తున్నారని అర్హులైన అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తల్లిపాలే బిడ్డకు, శ్రీరామ రక్ష అని, తల్లిపాల ద్వారా లభించే పోషకాలు మరి ఏ ఇతర ఆహారం ద్వారా లభ్యము కావని ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలను తప్పకుండ ఇవ్వాలని ఆమె కోరారు. తల్లిపాలు త్రాగడం ద్వారా తల్లి పిల్లల మధ్య కూడా మరింత అనుబంధం ఆప్యాయతలు ఏర్పడుతాయని ఆమె అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని మన ఇంటి వద్దనే తయారు చేసుకోవచ్చుని, స్వయంపాకం వంటల వలన పౌష్టికాహారం లభిస్తుందని, దీనివలన ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుందని ఆమె అన్నారు.పల్లి పట్టి, నువ్వుల ఉండలు,మునగాకు పకోడీ, పాలకూర పకోడి,, తదితర వంటకాలను ఇంటి వద్దనే చేసుకొని తినటం ద్వారా పౌష్టికాహార లోపాన్ని నివారించుకోవచ్చని ఆమె సూచించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం పిల్లలకు అన్నప్రాసన అక్షర అభ్యాసం చేయించినారు.
ఈ సందర్భంగా సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు తక్కువ ఖర్చుతో, ఎక్కువ పోషకాలు ఉండే విదంగా తయారు చేసిన పౌష్టికాహారాన్ని స్టాల్స్ లో ప్రదర్శించారు.
ఈ కార్యక్రమంలో వెలిదండ సర్పంచ్ చెనగాని సాంబయ్య, వెలిదండ ఉప సర్పంచ్ యానాల సోమయ్య, రంగాపురం సర్పంచ్ కట్టా కళ్యాణి,అంగన్వాడి సూపర్వైజర్ పోటు వసంత లక్ష్మి,పోషణ అభియాన్ కోఆర్డినేటర్ యానాల రాజేష్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలకు ముళ్లకంచె.. పచ్చదనానికి రక్షణ.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన నాగులవంచ రోడ్డు వెంట ఈవీజీ రామ్ రోజ్‌గార్ యోజన పథకం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టారు. రోడ్డు ఇరువైపులా నాటిన 80 మొక్కలకు చుట్టూ పాదులు ఏర్పాటు చేసి, గొర్రెలు, మేకలు వంటి పశువులు మొక్కలను తినకుండా ముళ్లకంచెను ఏర్పాటు చేశారు.
మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా అవి ఏపుగా పెరిగేలా చూడాలని గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. మొక్కలకు రక్షణగా ముళ్లకంచె ఏర్పాటు చేయడం వల్ల పశువుల నుంచి మొక్కలకు నష్టం కలగకుండా కాపాడవచ్చని తెలిపారు.
ఈ పనులను చింతకాని టెక్నికల్ అసిస్టెంట్ ఎక్కిరాల కృష్ణయ్య పరిశీలించారు. మొక్కల సంరక్షణ, పాదుల నిర్వహణ, ముళ్లకంచె పటిష్టత తదితర అంశాలపై మేట్ మడిపల్లి రామకృష్ణకు పలు సూచనలు, సలహాలు అందించారు.
తిరుమలాపురం గ్రామ సర్పంచ్ వీరబాబు అధ్యక్షతన ఈ పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో చేపడుతున్న



ఉపాధి హామీ పనుల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణతో పాటు మొక్కల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

## చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, అక్టోబర్ 5,**
చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుడు కాటబత్తిని వెంకటేశ్వరరావు ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న
చింతకాని మండలలి బీఆర్ఎస్ నాయకులు,
తెలంగాణ ఉద్యమకారులు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా తిమ్మినేనిపాలెం గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, తెలంగాణ ఉద్యమకారులు దీ=ూ పార్టీ సీనియర్ నాయకులు దర్శ బాలకృష్ణ, ఐతం ఆదినారాయణ,పాషా పర్స గాని ఏడుకొండలు,మంద ఏసోబు, ఏసుపోగు అబ్రహం, ముప్పిడి వెంకన్న తదితరులు వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. కంటి ఆపరేషన్ అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.
అనంతరం లిలి
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా గుగ్గిళ్ల సూర్యప్రకాశ్ (చిన్న డాక్టర్)లిలితో నాయకులు సమావేశమై మాట్లాడారు. గ్రామంలో పట్టభద్రుల ఓటు హక్కుకు అర్హత ఉన్న వారి వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరగా ఓటరు నమోదు కోసం దరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు.

## నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ..



**నవంబర్ చివరి వరకు రైతులకు వారబందు పద్ధతిలో రైతులకు నీటి సరఫరా అందజేస్తాం ..**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
రైతులకు చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా కృషి చేస్తాం....
ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిర్వహించారు.
నీటిపారుదల శాఖ అధికారులతో పాటు విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో కూడా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ..
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
రైతులు నీటిని సరైన క్రమంలో వాడుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు.
రైతులతో సమాన్వయం చేసుకోని వర్షాబావ స్థితిని, ఎల్నినో ప్రభావాన్నీ రైతులకు వివరించి సాగునీటి వినియోగం గురించి తెలిపాలని కోరారు.
వర్షాలు లేకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయి. రైతులు రోజు రోడ్లు ఎక్కడంతో పరిస్థితి ఇబ్బంది కరంగా మారింది కాబట్టి రిజర్వాయర్ లో ఉన్న నీళ్లను రైతులకు ఉపయోగ పడే విదంగా సాగునీటిని విడుదలకు ప్రయత్నించడం జరుగుతుందని తెలిపారు. వారబందు పద్ధతి క్రమంలో రైతులకు నీళ్లను విడుదల చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు సహకరించాలని అధికారులతో రైతుల సహకరించినప్పుడే చివరి ఆయకట్టు వరకు, నీళ్ళు అందజేయడానికి సాధ్యమవుతుందని పేర్కొన్నారు రిజర్వాయర్లో నిలువ ఉన్న నీటిని వార పద్ధతుల ద్వారా రైతులకు అందించే విధంగా రైతులకు నవంబర్ వరకు వార పద్ధతి ద్వారా నీళ్లను అందించే విధంగా కృషి కృషిచేసి రైతుల పండించిన పంట లాంటి నష్టం జరగకుండా రైతులకు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చే విధంగా సాయశక్తుల కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.
సంఘాల రిజర్వాయర్ నీళ్లు నింపడం వల్ల గద్వాల టౌన్ ప్రజలకు తాగునీటి కి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది పేర్కొన్నారు.నీరు ఎక్కువ వృధా కాకుండా సరిపడా నీటిని వార పద్ధతి ద్వారా విడుదల చేయాలని సూచించారు.
అధికారులు రైతులతో సమన్వయంగా చేస్తూ ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు , మాజీ ఎంపీపీ రాజారెడ్డి, , నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, గద్వాల టౌన్ సిఐ, తదితరులు నాయకులుపాల్గొన్నారు.

## బెజ్జం జానయ్య మృతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు

**మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి**



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలం పరిధిలో ఉన్న అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంజానయ్య మరణించడం జరిగింది వారి పార్థివదేహానికి జెండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన హుజునగర్ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డివారి ప్రార్థివ దేహం పై గులాబీ కండువా కప్పి ప్రత్యేక నివాళులర్పించారు బిఆర్ఎస్ పార్టీ మండలసీనియర్ నాయకులు దేవరం సైదిరెడ్డి ఉపసర్పంచ్ బెజ్జం స్వరూప రెడబోతు శ్రీనివాస్ రెడ్డి, రెడబోతు కృష్ణారెడ్డి,ఎడవెల్లి నర్సిరెడ్డి, అమరబోయిన వీరయ్య, వార్డ్ మెశీబర్ వీరయ్య, మాధ వీరబాబు, రేవూరి సైదులు, యాట సైదులు,, గోళ్ళ వీరయ్య, ఠాగూర్, చల్ల వీరయ్య,బెజ్జం శ్రీను,నిమ్మల వీరస్వామి,నిమ్మల శ్రీను, రేవూరి వీరస్వామి నివాళులర్పించారు

## సోలార్ విద్యుత్ లైన్‌తో అర్థింగ్ సమస్య



**అక్టోబర్ (05) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
సమస్యను పరిష్కరించాలని సబ్-కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి
మనూర్ మండలం తోర్నల్ గ్రామం మీదుగా కర్ణాటక వైపు వెళ్తున్న సోలార్ విద్యుత్‌కు సంబంధించిన 750 కె.వి. కలెక్షన్ లైన్ కారణంగా గ్రామంలో అర్థింగ్ (హమ్మింగ్) సమస్య ఏర్పడుతోందని గ్రామస్తులు, రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తోర్నల్ గ్రామ సర్పంచ్ పి. సంగమేశ్వర పాటిల్ ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం మనూర్ సబ్-కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, సోలార్ విద్యుత్ కలెక్షన్ లైన్ గ్రామ పరిధి మీదుగా వెళ్లడం వల్ల గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు, అలాగే వ్యవసాయ పొలాల్లో అర్థింగ్ సమస్య ఏర్పడుతున్నట్లు తెలిపారు. దీని కారణంగా విద్యుత్ స్తంభాల వద్ద పనులు నిర్వహించే సిబ్బంది, పొలాల్లో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.
గ్రామ ప్రజలు, రైతుల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి సమస్యను సాంకేతికంగా పరిశీలించాలని కోరారు. అర్థింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు విద్యుత్ స్తంభాలు, వ్యవసాయ పొలాల వద్ద అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సబ్-కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.
ఈ సమస్యపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి తక్షణమే చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి, సంజీవ కుమార్, రాహుల్ పటేల్, ఖాలేదు, మారుతి ,కలప్ప సతీష్, శ్రీపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, గణపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# ఔట్‌సోర్సింగ్ పోస్టుల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**149 పోస్టుల భర్తీలో వికలాంగులకు న్యాయం చేయాలి ---**
**- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్**



**నారాయణపేట జిల్లా, అక్టోబర్ 05,(సి కే న్యూస్):**
నారాయణపేట జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న ఉద్యోగ పోస్టుల్లో వికలాంగులకు చట్టబద్ధంగా 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 149 ఉద్యోగ పోస్టుల భర్తీకి సర్క్యులర్ జారీ కాగా, అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరిస్తున్న నేపథ్యంలో వికలాంగ అభ్యర్థులకు రిజర్వేషన్ అమలు చేయాలని వారు కోరారు.
వికలాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించాల్సి ఉందని తెలిపారు. చట్టం స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని అర్హత కలిగిన వికలాంగ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.
అందువల్ల నారాయణపేట జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న సంబంధిత అన్ని పోస్టుల్లో అర్హత కలిగిన వికలాంగ అభ్యర్థులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేసి, ఉద్యోగ నియామక ప్రక్రియలో వారికి న్యాయం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ కోరింది.
ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కే. కాశప్ప, జిల్లా సహాయ కార్యదర్శి బసవరాజ్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, రవి, అరవింద్, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఏసీబీ ట్రాప్




**(సి కే న్యూస్):** రాజేంద్రనగర్ డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ట్రాప్ నిర్వహించారు.
డీఎంహెచ్‌ఓ స్వర్ణకుమారి చుట్టూ లంచం వ్యవహారానికి సంబంధించి ఏసీబీ అధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం.ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించిన వ్యవహారంలో రెండు లక్షల రూపాయల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు ట్రాప్ చేసినట్లు తెలుస్తోంది.
ఈ వ్యవహారంలో శ్రీనివాస్ అనే అధికారిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.
అసలు ఈ లంచం వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉంది? డబ్బులు ఎవరి కోసం తీసుకున్నారు? అనే కోణంలో ఏసీబీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.
డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించడంతో అధికారులు, సిబ్బందిలో కలకలం రేగింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు, అధికారికంగా ఏసీబీ అధికారులు వెల్లడించాల్సి ఉంది.

# మామిళ్ళ శేఖర్ ప్రార్థివదేహానికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు హనుమంతు నాయుడు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం శెట్టి ఆత్మకూర్ గ్రామంలో మామిళ్ళ శేఖర్ అనారోగ్యంతో మృతి చెందాడు.... విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన ప్రార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు...
వీరి వెంట,రాఘవేంద్ర,అంపన్న,శ్రీరాములు, లక్ష్మణ,రాముడు, తిమ్మప్ప, రాము, సురేష్,మరియు నాయకులు తదితరులు ఉన్నారు.....

# ముదిరెడ్డిపల్లి నుంచే వైసీపీ విజయభేరి మోగాలి

● **గుడ్డంపల్లి వేణు రెడ్డి**

**హిందూపురం, సీకే న్యూస్ ప్రతినిధి** :రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ముదిరెడ్డిపల్లి ప్రాంతం నుంచే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించాలని ఆ పార్టీ నియోజకవర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ముదిరెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన వైసీపీ శ్రేణులు గుడ్డంపల్లి వేణు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికలపై పార్టీ శ్రేణులతో ఆయన చర్చించారు. వేణు రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ముదిరెడ్డిపల్లి ప్రాంత పరిధిలోని అన్ని వార్డుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేసి వైసీపీ సత్తాను చాటాలని సూచించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే వార్డుల వారీగా ప్రజలను కలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తే మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.

# నాడు ఉపాధిని కల్పిస్తే.. నేడు ఉపాధిని మర్చిపోయారు

- **కేసీఆర్ పాలనలో పోలీస్, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలో ఎన్నో ఉద్యోగాలు భర్తీ చేశారు**
- **నేటి రేవంత్ రెడ్డి పాలనలో ఉపాధి ఊసే లేదు**
- **నిరుద్యోగులను పట్టించుకునే దిక్కులేదు**
- **కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది**
- **యువత ఆలోచించాలి, పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును గ్రహించాలి**
- **పట్టుదలతో పార్టీ శ్రేణులు పనిచేసి బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని పెద్ద మెజార్టీతో గెలిపించాలి**
- **ఓటర్ నమోదు పై అన్ని వర్గాల పార్టీ శ్రేణులు దృష్టి సారించాలి**
- **షాద్ నగర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**




**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూర్ సిటీ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 05** :కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారనే విషయం రాష్ట్ర ప్రజలకు అర్థమైందని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎన్నికల ఓటర్ నమోదుపై నిర్వహించిన పార్టీ శ్రేణుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పాలనలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖలో వేల ఉద్యోగాలను భర్తీ చేశారని, రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ వేస్తామని, నిరుద్యోగ భృతి తక్షణమే అమలు చేస్తామని నిరుద్యోగుల సాక్షిగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకిచ్చిన మాట తప్పిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేజీ టు పిజీ వరకు ఉచిత విద్యనుఅందించడంతోపాటు కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత కేసిఆర్ కు దక్కితే, ఉన్న ప్రభుత్వ విద్యను నీరుగారిచే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవర్తిస్తుందని ఆరోపించారు. గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును యువత గ్రహించాలని, పాలన తీరును ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని, నేటి నుంచే గెలుపు కోసం కృషి చేసేందుకు ఐక్యమత్యంగా నిలబడాలని కోరారు. పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుని కలిసి నమోదు చేయించాలని కోరారు. ఆన్లైన్, ఆఫ్లైన్లలో నమోదు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి పూర్తి స్థాయి అవగాహన పెంచుకొని , ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మహిళా కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మితో పాటు మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల, గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్ని కులాల మద్దతుతోనే సభ సక్సెస్..



- **కులాలకు అతీతంగా ఓబీసీ సభకు హాజరయ్యారు..**
- **ఈ పోరాటం ఇక్కడితో ఆగదు.. భవిష్యత్తులో మరింత ఉధృతం..**
- **షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
- **సహకరించిన బిసి నేతలు, కార్యకర్తలు, అభిమానులు మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు**

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 05** :అన్ని కులాల మద్దతుతోనే ఓ బి సి హక్కుల సాధన కోసం జరిగిన బహిరంగ సభ విజయవంతమైందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగణనను చేపట్టి ఓబీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయం చేయాలని కోరుతూ గతంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేత రాహుల్ గాంధీ పలు ఉత్తరాలు రాసినప్పటికీ స్పందన లేకపోవడంతో వందరోజుల ఆందోళన కార్యక్రమానికి తెర తీయడం జరిగిందన్నారు. ఓబీసీ చైర్మన్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ బాధ్యతను తనపై పెట్టడం గర్వంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు హాజరుకాగా జిల్లా వ్యాప్తంగా 8 నియోజకవర్గాల నుంచి భారీగా తరలివచ్చారని గుర్తు చేశారు. కేవలం ఇది ఓబీసీల సమస్య గా మాత్రమే భావించకుండా రెడ్డిలు, బ్రాహ్మణులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు బహిరంగ సభకు తరలి వచ్చారన్నారు. ఓబీసీలు కోరే కోరిక న్యాయమైనదే అని భావించినందుకే కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చారని వెల్లడించారు. అన్ని సామాజిక వర్గాలు ఇందులో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని వెల్లడించారు. ఒక క్షేత్రస్థాయిలో కూడా తమ పోరాటం మొదలవుతుందని, మండల, నియోజకవర్గాల వారీగా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
తరువాత బీసీ సీఎం..
2035 తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి ఉంటారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. బీసీ సీఎం కావాలన్న ఆలోచన ప్రతి ఒక్కరిలోనూ ఉందని, అయితే 2035 వరకు మాత్రం రేవంత్ రెడ్డి మాత్రమే సీఎం గా ఉంటారని ఆయన పేర్కొనడం విశేషం. తర్వాత తప్పనిసరిగా బీసీలకు అవకాశం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2035 తర్వాత రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి అయ్యే అవకాశం కూడా ఉందని ఆయన చమత్కరించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఇబ్రహీం, ఎస్సీ సెల్ చైర్మన్ జాంగారి రవి, శీను నాయక్, వావిలాల సుజీవన్, పర్వతాపూర్ మల్లేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం లో జిల్లా నాయకులు చేత ఎమ్మార్పీఎస్ మండల కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది.
మండలం నూతన అధ్యక్షుడు నారపొంగు నాగేంద్రబాబు అధ్యక్షతన గౌరవ మండల అధికారులు అయినటువంటి తహసిల్దార్ కరుణశ్రీ ని ఎంపీడీవో శ్రీనివాసరావు ని మెడికల్ ఆఫీసర్ అల్తాఫ్ ని సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ ని అగ్రికల్చర్ ఆఫీసర్ సతీష్ ని ఏపీఓ నాగ పుల్లారావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి నూతన కమిటీ సభ్యులను పరిచయం చేస్తూ స్వీట్లు పంచుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా, మండల సీనియర్ నాయకులు పగిడిపల్లి రవీంద్ర, వేల్పుల హరికృష్ణ, కుక్కల దిలీప్, జొన్నలగడ్డ పుల్లారావు, గుండ్ల రాంబాబు, కోట వెంకటరత్నం, జిల్లపల్లి మధు, అందే గోపీనాథ్, పగిడిపల్లి పెద్ద బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.ద

# పొద్దుటూరు గ్రామంలో నూతన వీధిలైట్లు ఏర్పాటు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామంలో వీధులలో ఉన్న కరెంటు స్తంభాలకు నూతన విద్యుత్ బల్బులను గ్రామపంచాయతీ సిబ్బందితో వేపిస్తున్న దృశ్యం
దీంతో ప్రొద్దుటూరు గ్రామం మొత్తం విద్యుత్ కాంతులు వెలుగులతో ప్రకాశవంతంగా కనిపిస్తా ఉంది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య గ్రామ వార్డు నెంబర్లు గ్రామ పంచాయతీ ఎలక్ట్రీషియన్ శ్రీ రేపల్లె కృష్ణమాచారి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# పొద్దుటూరు గ్రామంలో శ్రీరామ భక్త బృందం వారి ఆధ్వర్యంలో శ్రీ కర్ర పూజ కార్యక్రమం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో శ్రీ రామ భక్త బృందం వారి ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో
శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల తొలి అంకురార్పణ పూజ అయినా శ్రీ కర్ర పూజా అభిషేకం కుంకుమార్చన పూజా కార్యక్రమం ఆలయ అర్చకుల వేద మంత్రోత్సారనాల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామంలోని అశేష జన వాహిని మధ్య ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదములను స్వీకరించి స్వామివారి ఆశీస్సులతో దీవెనలతో గ్రామం మొత్తం సుభిక్షంగా ఉండాలని ఆ స్వామివారిని మనసారా వేడుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ రామ భక్త బృందం సభ్యులు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గంజాయి కేసులో ముగ్గురు నిందితులకు 3 సంవత్సరాల జైలు శిక్ష

**రూ.10,000/- జరిమానా**

**మధిరఅక్టోబర్ 5(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర గంజాయి విక్రయిస్తూ మరియు వినియోగిస్తూ పట్టుబడిన ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధించారు. వివరాలు:ా1. కళ్యాణపు వంశీ, ా/శీ సాంబశివరావు ఏ శివ, వయస్సు 20 సంవత్సరాలు, తెలగ, పండ్ల దుకాణం వ్యాపారం, =/శీ ఎ.చీశీ.8-53, రామాలయం రోడ్, మధిర.
ా2. తమ్మిశెట్టి కిరణ్, ా/శీ శ్రీను, వయస్సు 19 సంవత్సరాలు, వడ్డెర, ఫ్లెక్సీ పనిలో కార్మికుడు, =/శీ బాలికల ఉన్నత పాఠశాల వెనుక వైపు, మధిర.
3. రెంటపల్లి మహేష్ ఆనంద్, ా/శీ రవికుమార్, వయస్సు 20 సంవత్సరాలు, ాజ--మాల, పెయింటింగ్ పని, =/శీ ఆజాద్ రోడ్, మధిర.

## మధిర మిర్చి మార్కెట్ యార్డులో నిలిచిన కొనుగోళ్లు

- దళారులు-- అధికారులు ల మధ్య వివాదంలో నలిగిపోతున్న అన్నదాత
- లైసెన్సుల నిబంధనలు, పన్ను వివాదాలతో బయ్యర్ల సమ్మె?







**మధిర అక్టోబర్ 5(సికె న్యూస్)ప్రతినిధి.**
మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చి విక్రయాల చుట్టూ వివాదం నెలకొంది.
మార్కెట్ యార్డు పాలకవర్గం, దళారులు, (బయ్యర్లు) మధ్య తలెత్తిన విభేదాల కారణంగా మిర్చి కొనుగోళ్లు స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడింది.
ఫలితంగా కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతులు దిక్కుతోచని స్థితిలో పడి నష్టపోయే ప్రమాదం కనిపిస్తోంది.
మార్కెట్ యార్డులో పలువురు వ్యాపారులు, దళారులు సరైన లైసెన్సులు లేకుండానే లావాదేవీలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
మార్కెట్ కమిటీ వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు (రెగ్యులరైజేషన్) తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో కొందరు దళారులు దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
పూర్తి పన్నుల భారం పడుతుండటంతో బయటి నుంచి వచ్చే బయ్యర్లు మధిరలో కొనుగోలు చేయడానికి విముఖత వ్యక్తం చేస్తూ "మేము కొనలేం" అంటూ వెనకడుగు వేస్తున్నారు.అధికారిక నిబంధనలకు లోబడకుండా వ్యాపారం సాగించాలనే కొందరి ధోరణి, ఇటు మార్కెట్ కమిటీ నిబంధనల నడుమ కొనుగోలు ప్రక్రియ ప్రతిష్టంభనకు గురవుతోంది.

### రైతుల ఆందోళన

కొనుగోళ్లు నిలిచిపోతే లేదా ధర తగ్గితే మిర్చిని కోల్డ్ స్టోరేజీలలో దాచుకోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఉప ముఖ్యమంత్రి ఆశయానికి గండి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ రైతాంగానికి మేలు చేకూర్చాలనే సంకల్పంతో మార్కెట్ యార్డు అభివృద్ధికి పెద్దపీట వేశారు. స్థానిక రైతులు ఖమ్మం, వరంగల్, గుంటూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా మధిరలోనే గిట్టుబాటు ధర దక్కాలనే ఉద్దేశంతో యార్డు కార్యకలాపాలను ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో లైసెన్సుల వివాదం, పన్నుల సమస్యల పేరుతో కొనుగోళ్లను నిలిపివేసే వాతావరణం ఏర్పడటం ఆయన ఆశయానికి విఘాతం కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.?రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా, అదే సమయంలో బయటి వ్యాపారులు స్వేచ్ఛగా వచ్చి పోటీపడి కొనుగోలు చేసేలా మార్కెట్ అధికారులు సమన్వయం సాధించాల్సి ఉంది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకుని, బయ్యర్లు, దళారులు, మార్కెట్ కమిటీతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని, తద్వారా నిరంతరాయంగా మిర్చి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

## మల్లారం గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంగర రమేష్ దిశ దినకర్మ, కర్మకు హాజరైన మధుర కాంగ్రెస్ నాయకులు



**మధిర అక్టోబర్ 5 (సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మండలం మల్లారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ లిశ్రీ కొంగర రమేష్ దశదిన కర్మలికు కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన : లిమధిర మార్కెట్ కమిటీ చైర్మన్ లిశ్రీ బండారు నరసింహారావులిఈ మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పారుపల్లి విజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రమేష్ , మృతి కాంగ్రెస్ పార్టీకి, మల్లారం గ్రామానికి తీరని లోటని, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీ పులిబండ్ల చిట్టిబాబు, కిసాన్ సెల్ అధ్యక్షులు దుంపా వెంకటేశ్వరరెడ్డి, నక్కలగరుబు సర్పంచ్ సంపసాల రామకృష్ణ, షేక్ జాకీర్ హుస్సేన్, మల్లారం కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు కొంగర వెంకటేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దిల్‌సుఖ్‌నగర్ సంతోషీమాత ఆలయంపై దాడి అత్యంత దురదృష్టకరం - డా. పీటర్ నాయక్ లకావత్



**సి కె న్యూస్ ప్రతినిధి:**హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని సంతోషీమాత ఆలయంలో పూజలు జరుగుతున్న సమయంలో ఒక వ్యక్తి ఆలయంలోకి చొరబడి అమ్మవారి విగ్రహంపై కర్రతో దాడి చేసిన ఘటనను డా. పీటర్ నాయక్ లకావత్ తీవ్రంగా ఖండించారు.
ఈ ఘటనపై డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, "ప్రజలు తమ విశ్వాసాన్ని ఆచరించుకునే ప్రార్థనా స్థలాలపై దాడులు ఏ రూపంలో జరిగినా తీవ్రంగా ఖండించాల్సిందే. దేవాలయం అయినా, చర్చి అయినా, మసీదు అయినా ప్రతి ప్రార్థనా స్థలం ప్రజల విశ్వాసానికి సంబంధించిన పవిత్ర స్థలం. వాటి భద్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత" అని అన్నారు.
'మతిస్థిమితం లేదనే కారణంతో దర్యాప్తును పక్కదారి పట్టించవద్దు'
నిందితుడికి మతిస్థిమితం లేదనే కారణంతో కేసును తేలికగా తీసుకోకుండా, ఘటన వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డా. పీటర్ నాయక్ లకావత్ పోలీసులను కోరారు.
"నిందితుడికి నిజంగా మతిస్థిమితం లేకపోతే, అతను ఆలయాన్నే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నాడు? అతని ఉద్దేశం ఏమిటి? ఈ ఘటన యాదృచ్ఛికమా, లేక ముందస్తు ప్రణాళికతో జరిగిందా? మరెవరైనా ప్రేరేపించారా? అనే అంశాలను పోలీసులు పూర్తిగా తేల్చాలి" అని డా. పీటర్ నాయక్ లకావత్ స్పష్టం చేశారు.
అన్ని ప్రార్థనా స్థలాలకు సమాన భద్రత కల్పించాలి
తెలంగాణలోని అన్ని ప్రార్థనా స్థలాల భద్రతపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష నిర్వహించాలని డా. పీటర్ నాయక్ లకావత్ డిమాండ్ చేశారు.
దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదులు మరియు ఇతర ప్రార్థనా స్థలాల వద్ద అవసరమైన భద్రతా చర్యలు, సీసీటీవీ నిఘా, పోలీస్ పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఆయన కోరారు.
"ఏ మతానికి చెందిన ప్రార్థనా స్థలంపై దాడి జరిగినా చట్టం ఒకే విధంగా స్పందించాలి. నిందితుడు ఏ మతానికి చెందినవాడైనా, ఎలాంటి రాజకీయ లేదా మతపరమైన ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాత దర్యాప్తు జరగాలి" అని డా. పీటర్ నాయక్ లకావత్ అన్నారు.
నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి
సంతోషీమాత ఆలయ ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి, నేరం రుజువైతే నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డా. పీటర్ నాయక్ లకావత్ డిమాండ్ చేశారు.
అలాగే, ఈ ఘటన వెనుక మరెవరైనా ఉన్నట్లు దర్యాప్తులో తేలితే, వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.
"ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఘటనలను ఏ మాత్రం ఉపేక్షించకూడదు. మతం వేరు కావచ్చు, విశ్వాసం వేరు కావచ్చు; కానీ చట్టం అందరికీ సమానంగా ఉండాలి. ప్రార్థనా స్థలాలపై దాడులకు తెలంగాణలో స్థానం ఉండకూడదు" అని డా. పీటర్ నాయక్ లకావత్ స్పష్టం చేశారు.
డా. పీటర్ నాయక్ లకావత్ ప్రధాన డిమాండ్లు
సంతోషీమాత ఆలయ ఘటనపై సంపూర్ణ, నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టాలి.
నిందితుడి చర్య వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని తేల్చాలి.
"మతిస్థిమితం లేదు" అనే కారణంతో దర్యాప్తును ముందుగానే పరిమితం చేయకూడదు.
నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.
తెలంగాణలోని అన్ని ప్రార్థనా స్థలాల భద్రతను సమీక్షించాలి.
అవసరమైన చోట సీసీటీవీ కెమెరాలు, పోలీస్ నిఘా మరియు భద్రతా ఏర్పాట్లు పెంచాలి.
ఏ మతానికి చెందిన ప్రార్థనా స్థలంపై దాడి జరిగినా చట్టాన్ని సమానంగా అమలు చేయాలి.

## ఎండమావులు లాంటి హామీలను వ్యతిరేకిస్తున్న కారు పార్టీ.



- "మండల క్యాడర్ కోసం అధికార పార్టీ ఆరాటం ఒకపక్క"
- "ప్రజా సమస్యల కోసం ప్రతిపక్ష పార్టీ పోరాటం మరోపక్క"
- "ఓట్లు కోసం కాకమ్మ కబుర్లు చెప్పి పొలిమేర దాటిన ఎంపీ జాడ ఏది.?"
- "ఫైర్ ఇంజన్ హామీను మరిచిన తెల్లం."
- "బి.ఆర్.ఎస్ దళిత బంధు మ్యానిఫెస్టోని కాపీ కొట్టి.! దళితులపై లక్ష వసూల్ కి నూతన పథకం శ్రీకారం"
- "మాటలు కోటలు దాటుతున్నాయి.. పనులు మాత్రం ముందుకు సాగడం లేదని విమర్శ"
- "మండల సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపణ"
- "ప్రజా సమస్యలను మీడియా ముందుకు తీసుకువచ్చిన కారు పార్టీ నాయకులు"

**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కారు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. మండల పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ప్రస్తావిస్తూ సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వారు అధికార పార్టీ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.
అధికార పార్టీ నాయకులు పదవులు, అధికారం కోసం పోటీ పడుతున్న సమయంలో.. తమ పార్టీ మాత్రం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా దృష్టికి తీసుకువస్తోందని వారు పేర్కొన్నారు. మండలంలోని సమస్యలపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని ఆరోపించారు...మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినా.. అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని నాయకులు అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు..ఎన్నికల సమయంలో రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ఇచ్చిన హామీలను ప్రస్తావించిన కారు పార్టీ నాయకులు.. ప్రస్తుతం రహదారుల పరిస్థితి ఏమాత్రం మారలేదని విమర్శించారు. "నేనే రహదారులు నిర్మించాను" అంటూ ఓట్ల కోసం చెప్పిన మాటలు ప్రస్తుతం ఆచరణలో కనిపించడం లేదని ఆరోపించారు..
ప్రధాన రహదారులు దెబ్బతిని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ మరమ్మతులపై స్పష్టత లేకపోవడం దురదృష్టకరమన్నారు. రోడ్డు మరమ్మతులకు టెండర్లు వేశారా? లేదా? పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? అనే విషయాలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు...అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఫైర్ ఇంజన్ అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ కూడా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని కారు పార్టీ నాయకులు ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫైర్ ఇంజన్ సౌకర్యాన్ని తక్షణమే కల్పించాలని కోరారు...గిరిజన ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు రహదారుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు కోరారు. మారుమూల గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవలు పొందే వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు..అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన కనిపించడం లేదని కారు పార్టీ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.
జరిగింది ఏమిటి.. ప్రస్తుతం జరుగుతున్నది ఏమిటి.. ఇక ముందు జరగబోయేది ఏమిటి అనే విషయాలను ప్రజలకు తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని వారు అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న మీడియా మరింత బాధ్యతాయుతంగా స్పందించాలని కోరారు. ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడంతో పాటు.. పెండింగ్‌లో ఉన్న రహదారులు, ఫైర్ ఇంజన్ వంటి అంశాలపై ప్రభుత్వం, అధికారులు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కారు పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోడవర్తి నరసింహమూర్తి, మండల మాజీ అధ్యక్షులు గంప రాంబాబు, చిడెం రవి వాడ బలిజ సంఘ నాయకులు దర్రా దామోదర్, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా ఇంచార్జి మంత్రి, గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి సమీక్షలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినతులు

- బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి
- ఇంటిగ్రేటెడ్ కార్యాలయం ఏర్పాటు చేయాలి
- డయాలసిస్ సెంటర్‌ను పునరుద్ధరించాలి
- ఇచ్చోడలో 30 పడకల జనజ సెంటర్ మంజూరు చేయాలి
- ఫారెస్టు అధికారుల వైఖరితోనే ఆదిలాబాద్ జిల్లా వెనక్కి నెట్టేయబడుతుంది
- ఫారెస్టు అధికారులే అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- నెరడిగొండ మరియు బజార్ హత్నూర్ మండల అటవీ సమస్యలకు పరిష్కారం చూపాలి



**సికె.న్యూస్.ప్రతినిధి. అదిలాబాద్**
నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.
బోథ్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జిల్లా ఇంచార్జి మంత్రి మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రస్తావించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ
1. బోథ్ లో ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయం ఏర్పాటు చేయాలి.
2. బోథ్ లో దయాలసిస్ సెంటర్ మంజూరు చేయాలి.
3. బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి.
4. ఇచ్చొడ లో 30 పడకల జనజ సెంటర్ మంజూరు చేయాలి.
5. నెరడిగొండ మరియు బజార్ హత్నూర్ భూ సమస్యలు పరిష్కరించాలి.

బోథ్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తే ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుతాయని తెలిపారు.
అలాగే బోథ్ నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పరిపాలనా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా గతంలో బోథ్ కు మంజూరు అయిన డయాలసిస్ సెంటర్ ను తరలిపోవడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోథ్‌లోనే డయాలసిస్ సెంటర్‌ను తిరిగి మంజూరు చేసి, సేవలను పునరుద్ధరించాలని కోరారు. ఇచ్చొడ మండల కేంద్రంలో రోగుల సంఖ్య పెరగడంతో 30 పడకల జనజ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.
మండలాల్లో గిరిజనేతరులు అటవీ అధికారుల పట్ల పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకొని వారికి అటవీ హక్కు పట్టాలను అందించాలని కోరారు.
బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ఈ అయిదు ప్రధాన అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు.

## డెకోర్ పేపర్ మిల్ పరిశ్రమతో ప్రజలకు, పశువులకు హాని, : పాటించుకొని అధికారులు,

- బతకలేకపోతున్నం,ఈ నల్లటి బూడిదతో పిల్లలకు దగ్గు, కళ్ళల్లో మంటలు,
- పోలంపల్లి గ్రామ రైతుల ఆవేదన,



**అక్టోబర్ 05 సీ కే న్యూస్ చేగుంట:**పొలంకాడికి పోతే కాలు మొత్తం నల్లగా అయిపోతుంది చూడండి నాకాలు మసి పీల్చలేక దగ్గు ఆగట్లే. పంట ఆకులపై కూడా ఇదే మసి. పంట ఏం పండుతది,

విద్యార్థుల వింత గోస,

పిల్లలకు ఇచ్చే వాటర్ ప్యాకెట్ పై కూడా నల్లటి బూడిద ఉంది,ఈ నీళ్ళు తాగితే పిల్లలు ఏమైపోతారు,ఇంట్లో కూడా ఉండలేకపోతున్నాం. కళ్ళు మండుతున్నాయి.

వృద్ధుడి గోడు,

ఆకులన్నీ నల్లగా అయిపోయినయ్ మా బర్రెలు ఈ ఆకులు తిని జబ్బు పడుతున్నాయి. డెకార్ మిల్లు వల్ల మా ప్రాణాలకే ముప్పు వచ్చింది. ప్రజల ప్రాణాలను పట్టించుకోండి,అధికారులకు దండం పెడుతున్నం.దయచేసి వెంటనే రండి, గ్రామాన్ని కాపాడండి. ఈ మిల్లు వల్ల మేము బతకలేకపోతున్నాం. వెంటనే చర్యలు తీసుకోండీ,

## యోగంతో మనశ్శాంతి -- సంస్కృతితో మానవత్వం



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 5.**యాదాద్రి భువనగిరి జిల్లా నాగిరెడ్డిపల్లి ప్రాంతంలో వెలసిన పుణ్యక్షేత్రంలో ఉత్తర భారతదేశానికి చెందిన 54 మంది పీఠాధిపతుల సమక్షంలో సిద్ధగురు శ్రీ రామానంద మహర్షి కరకమలములచే సనాతన ధర్మ సహస్ర సూత్రాలు గ్రంథావిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మీడియాతో మాట్లాడుతూ యోగాసనాలు, ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఆలోచనల్లో స్పష్టత పెరుగుతాయని తెలిపారు. యోగం కేవలం వ్యాయామం కాదని, శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమన్వయం కలిగించే సాధనమని పేర్కొన్నారు. ప్రేమ, దయ, క్షమ, సహనం, సత్యం, సేవ వంటి మానవీయ విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. కుల, మత, ప్రాంత, భాష భేదాలను పక్కనపెట్టి భారతీయులమనే భావనతో ఐక్యంగా ముందుకు సాగాలని, "యోగంతో మనశ్శాంతి -- సంస్కృతితో మానవత్వం -- ఐక్యతతో బలమైన భారత్" అనే స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చిన్నంబావి మండల కేంద్రం లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

మండల కేంద్రం లో మత్తు పదార్థాల కట్టడికి పోలీసుల చర్యలు



**సి కే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :**చిన్నంబావి మండల పరిధిలో డ్రగ్స్, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు చిన్నంబావి పోలీసులు వనపర్తి స్పెషల్ బ్రాంచ్ పోలీస్ లు సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో మండలంలోని పలు షాపులలో, హోటల్ లలో, వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టారు. రహదారి వెంట ఉన్న హోటళ్లు, కిరాణా దుకాణాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఆరా తీశారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలపై, అనుమాన వ్యక్తులు సంచారం పై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు సూచించారు. తనిఖీల్లో స్పెషల్ బ్రాంచ్ అధికారి గోపాల్, శేఖర్, కర్ణాకర్‌తో పాటు చిన్నంబావి మండలం పోలీసులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి,



**అక్టోబర్ 05 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం పెద్ద శివనూరు గ్రామానికి చెందిన అన్నం యాదగిరి తండ్రి నారాయణ, వయసు 63 సం.లు, వృత్తి వ్యవసాయం ఆదివారం నాడు 04.10.2026 నాడు మధ్యాహ్నం 03,30 గంటలకు తన వ్యవసాయ పొలంవద్ద వ్యవసాయ బోరు మోటారు స్టార్టర్ డబ్బా ఆన్ చేసే క్రమంలో ప్రమాద వశాత్తు కరెంటు వైర్ తన ఎడమ చేతికి తగిలి అక్కడికక్కడే మరణించినాడు ఇట్టి విషయములో సోమవారం మృతుని భార్య అన్నం కిష్టమ్మ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,

# బ్యాంక్ అధికారులమంటూ సైబర్ మోసాలు.. నిందితుడి అరెస్ట్

- క్రెడిట్ కార్డు వివరాలు, ాూలు ఆదిలాబాద్ బాధితుని వద్ద రూ.73,279 మోసం
- మహారాష్ట్ర గోవా తెలంగాణ రాష్ట్రాలలో దాదాపు 150 ఫిర్యాదులు నమోదు.
- మూడు రాష్ట్రాల బాధితుల వద్ద 95 లక్షల వరకు మోసం
- మహారాష్ట్రలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఆదిలాబాద్ 1 టౌన్ పోలీసులు
- నిందితుడి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్





**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్**

నిందితుడి వివరాలు

చైతన్య ప్రమోద్ కుటె (25), నా/శీ ప్రమోద్ కుటె, డబ్కి రోడ్డు, గురుకృప ప్రొవిజన్ సమీపంలో, మెహరేనగర్, భూరడ్ పోస్ట్, అకోలా గ్రామీణ, అకోలా జిల్లా, మహారాష్ట్ర. (ప్రస్తుతం పింప్రి-చించ్వాడ్, పూణే, మహారాష్ట్ర.)

బ్యాంక్ అధికారులమంటూ ప్రజలకు ఫోన్ చేసి, వారి క్రెడిట్ కార్డులు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన వివరాలు మరియు ాూలు సేకరించి డబ్బులు కాజేస్తున్న సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పత్రిక సమావేశంలో వివరాలను వెల్లడించారు..

ఆదిలాబాద్ బ్రాహ్మణవాడకు చెందిన బాధితుడు ప్రఫుల్ పాటిల్కు 2026 జూలై నెలలో బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి, అతని క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేస్తామని నమ్మించి సైబర్ మోసానికి పాల్పడి రూ. 73,279/- కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీఅఎవ చీశీ.633/2026 నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో భాగంగా చీజ౯ా పోర్టల్ ద్వారా లభించిన సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు. పై అధికారుల ఆదేశాల మేరకు ఆదిలాబాద్ 1 టౌన్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం మహారాష్ట్రకు వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకుని ఆదిలాబాద్‌కు తీసుకువచ్చింది.

పోలీసుల విచారణలో నిందితుడు తాను గతంలో ాఇఅం బ్యాంక్‌లో పనిచేసిన సమయంలో కస్టమర్లతో మాట్లాడిన అనుభవాన్ని ఉపయోగించుకుని, బ్యాంక్ కస్టమర్లకు సంబంధించిన మొబైల్ నంబర్లను సేకరించినట్లు తెలిపాడు. అనంతరం వివిధ సిమ్ కార్డులు, మొబైల్ ఫోన్లు ఉపయోగిస్తూ బ్యాంక్ అధికారులమంటూ కస్టమర్లకు ఫోన్ చేసి, వారి క్రెడిట్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు మరియు ాూలను తెలుసుకుని డబ్బులను వివిధ ఖూ×, ాఝఓశీఅ ఖాతాలకు బదిలీ చేసుకున్నట్లు తెలిపాడు.

నిందితడు తెలంగాణ, మహారాష్ట్ర మరియు గోవా రాష్ట్రాలలో దాదాపు 150 మంది బాధితుల వద్ద రూ 95,33,651/- నగదు నష్టపోయినట్లు జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ నందు ఫిర్యాదులను నమోదు అయినట్లు తెలిపారు.

అదేవిధంగా 23.07.2026న బాధితుడికి ఎఐఖీజ బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పి, క్రెడిట్ కార్డు యాక్టివేషన్ పేరుతో నమ్మించి, ాూలను తెలుసుకుని ఐదు లావాదేవీల ద్వారా మొత్తం రూ.73,279/- బదిలీ చేసుకున్నట్లు విచారణలో తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.

నిందితుడు మోసాలకు ఉపయోగించినట్లు తెలిపిన మొబైల్ ఫోన్‌ను ధ్వంసం చేసినట్లు కూడా విచారణలో వెల్లడించాడు. అలాగే వివిధ మొబైల్ నంబర్లతో సిమ్ కార్డులు మార్చుతూ, మొబైల్ ఫోన్లు మార్చుతూ సైబర్ మోసాలకు పాల్పడినట్లు తెలిపాడు.

నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నవి

ఇశీఎశ్ఝ ఎవతీఎఎవతీ కారు -- =వస్త్ర.చీశీ. వీఎ-14-వీజ-1167

ాజూజూశ్రీవ ఖూష్ట్రశీఅవ 13 మొబైల్ ఫోన్

వీశీశీ +67 మొబైల్ ఫోన్

వివిధ సిమ్ కార్డులు

నిందితుడిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ గారు తెలిపారు. ప్రజలు బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు లేదా ఇతర సంస్థల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ాూ, ా×చీ, జఎఎ, క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

కేసు నందు కీలకంగా వ్యవహరించిన సిబ్బంది ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా నగదు రివార్డులను అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమం నందు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ 1 టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఎస్ఐ లు గోపికృష్ణ, అశోక్, మరియు పోలీసు సిబ్బంది, సైబర్ క్రైమ్ కీలకంగా వ్యవహరించారు.

# అడవి జంతువులను వేటాడి కొమ్ములు, మాంసం విక్రయం.. నిందితుడి అరెస్ట్



**జింకలను వేటాడి మాంసం, కొమ్ములతో పాటు ఇతర భాగాలను విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడి**

**వేటకు ఉపయోగించిన మోటార్ సైకిల్, సెల్‌ఫోన్ స్వాధీనం**

**గత సంవత్సరం ఆగస్టు 5వ తారీఖున కేసు నమోదు, అప్పటినుండి పరారీలో ఉన్న నిందితుడు, ప్రస్తుతం అరెస్ట్.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్**

అక్రమంగా అడవి జంతువులను వేటాడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు.

ఆదిలాబాద్ పట్టణంలోని పంజేశా ప్రాంతానికి చెందిన షోయబ్ అఫ్జల్ (34) ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. తన సంపాదన జల్సాలకు సరిపోవడం లేదని, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమంగా వన్యప్రాణులను వేటాడినట్లు పోలీసుల విచారణలో తెలిపారు.

గత సంవత్సరం ఆగస్టు 5వ తారీఖున విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడు ఇంట్లో తనిఖీలు నిర్వహించగా, నిందితుడి ఇంట్లో ఉన్న డబుల్ బ్యారల్ తుపాకీ, కత్తులు, ఉలి కనిపించగా, అవి తన తాతలు గతంలో వేటకు ఉపయోగించినవని తెలిపాడు. అనంతరం తుపాకీతో వేటాడి అడవి జంతువుల మాంసం, కొమ్ములు మరియు ఇతర భాగాలను విక్రయించి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు.

నిందితుడు మహారాష్ట్రలోని ఘాటంజి అటవీ ప్రాంతానికి వెళ్లి జింకలను వేటాడినట్లు, వేటాడిన జింకలను అక్కడే కత్తులతో కోసి, మాంసాన్ని విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. జింకల కొమ్ములను హైదరాబాద్‌లో విక్రయిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని భావించి, వాటిని ఇంట్లో దాచిపెట్టినట్లు తెలిపాడు. నిందితుడి ఇంట్లో జింకల కపాలాలతో కూడిన కొమ్ములు 6, ఒక జత జింక కొమ్ములు దాచినట్లు విచారణలో వెల్లడైంది. వేటకు వెళ్లే సమయంలో తనతో పాటు హైదరాబాద్‌కు చెందిన కొందరు వ్యక్తులు కూడా వచ్చేవారని, అందరూ కలిసి వేటాడేవారని నిందితుడు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంతకుముందు పోలీసులు నిందితుడి ఇంట్లో సోదాలు నిర్వహించిన సమయంలో డబుల్ బ్యారల్ తుపాకీ, కత్తులు, జింక కొమ్ములు, జింక తలలతో కూడిన కపాలాలు, టార్చ్‌లైట్, నలుపు రంగు జాకెట్, మఫ్లర్, షూస్, బ్యాగ్ మరియు మూడు పెన్‌డ్రైవ్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పోలీసులు తన కోసం గాలిస్తున్న విషయం తెలుసుకున్న నిందితుడు హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్రలోని ఔరంగాబాద్, ఆర్ణి, పూణే ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులకు చిక్కకుండా ఉన్నట్లు విచారణలో వెల్లడించాడు. అనంతరం ఆదిలాబాద్‌కు వచ్చి ఇంటి వద్ద ఉన్న సమయంలో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

ప్రస్తుతం స్వాధీనం చేసుకున్నవి

1. ాబఓబఎఆ దీబతీస్త్రఝఅ క్ీవవ్ మోటార్ సైకిల్ -- యా-12-జు-4397
2. ఝఎంబఅస్త్ర ఐబశీం సెల్‌ఫోన్ -- ×వీజు×-1: 357813084407811, ×వీజు×-2: 357814084407819

వేటకు ఉపయోగించిన మోటార్ సైకిల్ మరియు నిందితుడు ఉపయోగించిన సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వన్యప్రాణులను వేటాడటం, వాటి భాగాలను అక్రమంగా కలిగి ఉండటం లేదా విక్రయించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అక్రమ వేటకు పాల్పడే వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కేసులో మరెవరైనా నిందితులు ఉన్నారా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ గారు తెలిపారు.

నిందితుడి వివరాలు

షోయబ్ అఫ్జల్ (34), నా/శీ అబ్దుల్ అజీజ్, వృత్తి: ప్లంబర్, రా. పంజేశా, ఆదిలాబాద్.

ఈ కేసులో వన్ టౌన్ పోలీసుల బృందం సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసింది.

# ఓవర్ హెడ్ ట్యాంక్ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే చింతమనేని.







**దెందులూరు సికె.న్యూస్. ప్రతినిధి. అక్టోబర్ 05:** పెదవేగి మండలం పినకడిమిలో రూ. 29 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఈ సంధర్భంగా భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే చింతనేని ప్రబాకర్ కి గ్రామస్తులు హనంగా హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రంలో ఎమ్మెల్యే చింతనేని మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇరిగేషన్ శాఖ మంత్రి రామానాయుడు ఇచ్చిన మాట మేరకు, రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా దెందులూరు నియోజకవర్గానికి రూ. 30 కోట్లు మంజూరు చేయగా, పెదవేగి మండలం పినకడిమి గ్రామంలో రూ. 29 లక్షల విలువైన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు నేడు భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించడం జరిగింది అని చింతనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేతన్న సుస్మన్!

ఢిల్లీలోని ది కుంజ్‌లో ఆదిత్య బిర్లా సంస్థ చేపట్టిన 'ఆద్యం హ్యాండ్‌వోవెన' ప్రదర్శన చేనేత ప్రియులకు ఒక అరుదైన అనుభవమే. దేశంలోని వివిధ నేత క్లస్టర్ల నుంచి తెచ్చిన వస్త్రాలను ప్రదర్శించడమే కాకుండా, ప్రముఖ దర్శకుడు శ్యామ్ బెనెగల్ 1987లో తీసిన హిందీ చిత్రం 'సుస్మన్'ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ప్రధాన స్రవంతి ఓటీటీ వేదికల్లో సులువుగా దొరకని సినిమాను చూపించేందుకు బెనెగల్ కుటుంబం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్నారు. 'సుస్మన' అంటే సారం అని అర్థం. భారత చేనేత సంప్రదాయానికి పడుగుపేకల్లా నిలిచిన నేతన్నల జీవితాల గురించిన చిత్రానికి ఇంతకన్నా సరైన పేరుండదు. కానీ దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కూడా ఆ సినిమా ఎంత ప్రాసంగికంగా ఉందో చూస్తే ఒక ఇబ్బందికరమైన ప్రశ్న ఎదురవుతుంది. నేతన్న బతుకులో నిజంగా ఏం మారింది? ఆద్యం వ్యాపార విభాగాధిపతి మనీష్ సక్సేనా మాటల్లో చెప్పాలంటే, ఆ సినిమా కాలంనుంచి చాలా మారినా, అసలు మారింది చాలా తక్కువ. ఈ అభిప్రాయం కేవలం ఒక వ్యక్తి భావన కాదు. అధికారిక గణాంకాలూ దాన్నే సమర్థిస్తున్నాయి. నాలుగో అఖిల భారత చేనేత గణన (2019-20) ప్రకారం దేశంలో సుమారు 31.45 లక్షల చేనేత కుటుంబాలు, 35.22 లక్షల మంది కార్మికులు, అనుబంధ కార్మికులున్నారు. వీరిలో 72 శాతానికి పైగా మహిళలే! అయినా ఆ గణనలో నమోదైన చేనేత కార్మిక కుటుంబాల్లో 67.1 శాతం కుటుంబాల నెలసరి ఆదాయం అన్ని మార్గాల నుంచి కలిపి రూ.5 వేల కంటే తక్కువే. మరో 26.2 శాతం కుటుంబాలు రూ.5,001 నుంచి రూ.10 వేల మధ్య సంపాదిస్తున్నాయి. అంటే పది కుటుంబాల్లో దాదాపు తొమ్మిదింటికి నెలకు రూ.10 వేలు కూడా దక్కడం లేదు. దేశ సంస్కృతికి వన్నెలద్దుతున్న చేతులకు ఇదేనా ప్రతిఫలం? నేతన్నను పొగడటం సులువు; అతనికి న్యాయమైన కూలీ ఇవ్వడం కష్టం. ప్రదర్శనశాలల్లో అద్భుతంగా కనిపించే వస్త్రం వెనుక ఉన్న శ్రమ, అప్పులు, అనిశ్చితి సామాన్య వినియోగదారుడికి కనిపించవు. 'సుస్మన'ను మళ్లీ తెరపైకి తేవడం వెనుక ఉన్న అసలు సందేశం ఇదే. కళను ఆరాధించే సమాజం, ఆ కళను సృష్టించేవారి జీవితాన్ని కూడా చూడాలి.

ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పోచంపల్లి ఇక్కత్. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి నుంచి వచ్చిన ఈ వస్త్రం జ్యామితీయ రూపకల్పనలతో ప్రసిద్ధి చెందింది. ఆచార్య వినోబా భావే భూదాన్ ఉద్యమానికి తొలి అడుగు వేసిన నేల ఇదే అని చెబుతారు. ఇక్కత్ అందం మగ్గం మీదకు రాకముందే మొదలవుతుంది. సాధారణ నేతలో డిజైన్ నేత సమయంలోనే రూపుదిద్దుకుంటే, ఇక్కత్‌లో ముందుగా నిర్ణయించిన నమూనా ప్రకారం నూలును కట్టి, అద్దకం వేస్తారు. తర్వాత ఆ రంగు దారాలను మగ్గంపై అత్యంత కచ్చితత్వంతో సరిచేస్తేనే నమూనా స్పష్టంగా ఏర్పడుతుంది. మోటిఫ్‌ల అంచుల్లో కనిపించే స్వల్ప అస్పష్టతే ఇక్కత్‌కు చేతి నేత ముద్రను ఇస్తుంది. యంత్రం తయారుచేసే నిక్కచ్చి సమరూపత దానికి లేదు, ఆ లోపమే దాని ప్రత్యేకత. ఈ సంక్లిష్ట ప్రక్రియ వల్ల పోచంపల్లిలో నేతగాళ్ల మధ్య అరుదైన భాగస్వామ్యం ఏర్పడుతుంది. నేతగాడు కట్టు, అద్దకం చేసేవారితో సమన్వయంతో పనిచేయాలి. ఇతర క్లస్టర్లలో ప్రధాన నేత పురుషులు, తేలికపాటి పనులు మహిళలు చేస్తుంటే, ఇక్కడ భార్యాభర్తలు జంటగా పనిచేసే సందర్భాలు ఎక్కువని సక్సేనా వివరించారు. ఇది మన రాష్ట్రానికీ అద్దం పడుతుంది. మంగళగిరి, ధర్మవరం, వెంకటగిరి, ఉప్పాడ వంటి ప్రాంతాల్లో కూడా నేత ఒక కుటుంబ సమష్టి కృషి. ఒకరు కండెలు చుడతారు, మరొకరు ఊక, ఇంకొకరు మగ్గం నడుపుతారు. అయినా గణనలో మహిళలను సహాయకులుగా లేదా అనుబంధ కార్మికులుగా మాత్రమే పరిగణించే ధోరణి కొనసాగుతోంది. నూలు చుట్టడం, అద్దకం, నేత వంటి కీలక పనులు చేసే మహిళల శ్రమకు గుర్తింపు, కూలీ రెండూ తక్కువే. ఇక్కత్ లాంటి సంప్రదాయాల్లో ఇద్దరి శ్రమ సమానంగా అవసరమైనప్పుడు, ఇద్దరికీ న్యాయమైన ఆదాయం దక్కాలన్న వాదనకు ఇది బలం చేకూరుస్తుంది. ఈ శ్రమను గౌరవించకుండా చేనేత వారసత్వాన్ని కాపాడతామనడం ఆత్మవంచనే అవుతుంది. అయితే ఇంతటి శ్రమసాధ్యమైన కళను బతికించుకోవడానికి మూల్యం చెల్లించాల్సిందే. ప్రీమియం దుకాణాల్లో పట్టు పోచంపల్లి చీరల ధరలు ఇప్పుడు సుమారు రూ.20 వేల నుంచి రూ.1 లక్ష వరకు ఉన్నాయి. పట్టు రకం, డిజైన్ సంక్లిష్టత, పని పరిమాణాన్ని బట్టి ధర మారుతుంది. చేనేతను అందరూ

## సంపాదకీయం

ధరించాలన్నదే దాని అసలు సారమని సక్సేనా అంటారు. కానీ పట్టు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి; మరోవైపు కనీస వేతనం ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. ఇదే చేనేత రంగం ఎదుర్కొంటున్న సమకాలీన వైరుధ్యం. ధర తగ్గిస్తే నేతన్న కూలీ తగ్గుతుంది; కూలీ పెంచితే సామాన్యుడికి అందని వస్త్రం అవుతుంది. ఈ ఉచ్చు నుంచి బయటపడేందుకు ప్రభుత్వం, సంస్థలు, వినియోగదారులు ముగ్గురూ బాధ్యత పంచుకోవాలి. ముడి పట్టు, నూలు ధరల స్థిరీకరణకు సహకార వ్యవస్థను బలోపేతం చేయాలి. చేనేత పేరుతో అమ్ముడయ్యే యంత్రాల అనుకరణలను అడ్డుకోవాలి. ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం మంచిదే, కానీ ఆ వేడుక ఒక రోజుకే పరిమితం కాకూడదు. చేనేత గుర్తింపు, భౌగోళిక సూచిక రక్షణ, ఆన్‌లైన్ మార్కెట్ అనుసంధానం, బీమా, ఆరోగ్య భద్రత వంటివి నేతన్నకు నిజంగా చేరుతున్నాయా అన్నది ఎప్పటికప్పుడు సమీక్షించాలి. యువతను ఈ వృత్తిలోకి ఆకర్షించాలంటే నెలకు రూ.5 వేలలోపు ఆదాయం ఉన్న రంగంలో అది సాధ్యం కాదన్నది స్పష్టం. మనీష్ సక్సేనా 1987లో ఒక ఉత్సవంలో 'సుస్మన' చూసి ప్రభావితమయ్యారు. ఆ సినిమానే తన వృత్తి ఎంపికను తీర్చిదిద్దిందని చెప్పారు. 1994లో తన తొలి జీతంతో అమ్మకు కొన్న చీరను కూడా ఆయన ఈ ప్రదర్శనలో ఉంచారు. ఒక చీర కుటుంబ జ్ఞాపకాన్ని దశాబ్దాల పాటు మోస్తుంది; ఒక నేత సంప్రదాయం సాంస్కృతిక జ్ఞాపకాన్ని శతాబ్దాల పాటు మోస్తుంది. 'సుస్మన' వచ్చి నాలుగు దశాబ్దాలు కావస్తున్న ఈ సమయంలో సవాలు మగ్గాన్ని కాపాడటం మాత్రమే కాదు. ఆ మగ్గం ముందు కూర్చున్న మనిషి దాని ద్వారా తన భవిష్యత్తును నిర్మించుకోగలిగేలా చేయడమే అసలైన లక్ష్యం. ఆ రోజు వచ్చినప్పుడే చేనేత నిజంగా బతికినట్టు లెక్క. చేనేతను కాపాడటం అంటే మగ్గాన్ని బతికించడం మాత్రమే కాదు.. ఆ మగ్గం ముందు కూర్చున్న నేతన్నకు గౌరవంగా బతికే భరోసా ఇవ్వడం. నేతన్న చేతికి న్యాయమైన కూలీ.. అతని కుటుంబానికి భద్రమైన భవిష్యత్తు దక్కినప్పుడే 'సుస్మన్' చెప్పిన సారం నిజమైన అర్థాన్ని సంతరించుకుంటుంది.

---

## పనికొచ్చే పలుకు



# సాధించిన దాన్ని సెలబ్రేట్ చేసుకో..

వీడియో గేమ్ ఆడుతున్నప్పుడు ఒక లెవెల్ దాటగానే వచ్చే ఫీలింగ్ గుర్తుందా? కొన్ని సెకన్లు కిక్కు, ఆ తర్వాత వెంటనే "నెక్స్ట్ లెవెల్ ఏంటి?" అని చూస్తాం. గేమ్‌లో ఇది సరదాగా ఉంటుంది. కానీ జీవితంలో ఇదే ఫార్ములా నడిస్తే? కొత్త జాబ్ వచ్చింది, సరే, ఇంకా పెద్ద పోస్ట్ కావాలి. సొంత బిజినెస్ మొదలైంది, సరే, ఇంకా పది బ్రాంచీలు కావాలి. ఫిట్‌నెస్ మెరుగైంది, సరే, ఇంకా సిక్స్ ప్యాక్ కావాలి. ఎంత సాధించినా, మనసులో ఒక చిన్న గొంతు గుసగుసలాడుతూనే ఉంటుంది –"ఇంకా ఏమీ సాధించలేదు, ఇంకా చాలా చేయాలి". మన బ్రెయిన్ ఒక "ఎండ్‌లెస్ స్క్రోల్" మెషిన్. ఇది మీ బలహీనత కాదు, మన మెదడు పనిచేసే తీరే ఇది. ఒక లక్ష్యాన్ని పూర్తి చేయగానే, మెదడు దాన్ని "డన్" అని మార్క్ చేసి, వెంటనే కొత్త లక్ష్యాన్ని ఎంచుకుని, ఒత్తిడి పెడుతుంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ఎలా ఒకదాని తర్వాత మరొకటి వస్తూ ఆగకుండా స్క్రోల్ చేయిస్తాయో, మన ఆశయాలు కూడా అలాగే ఒకదాని తర్వాత మరొకటి వస్తూ, మనల్ని ఎప్పటికీ "ఇంకా కావాలి" అనే మోడ్‌లోనే ఉంచుతాయి. అందుకే కొందరు కోట్లు సంపాదించినా, "నేనింకా సక్సెస్‌ఫుల్ కాలేదు" అని ఫీలవుతుంటారు. ఈ ఎండ్‌లెస్ రేస్‌లో మనం కోల్పోయేది ఏంటో తెలుసా? సాధించిన క్షణాన్ని ఆస్వాదించడం. మీరు ఎగ్జామ్ క్లియర్ చేసిన రోజు, ఫ్యామిలీ కోసం ఏదైనా కొన్న రోజు, ఎప్పటినుంచో భయపడ్డ ఒక పనిని చివరికి పూర్తి చేసిన రోజు –ఇవన్నీ సెలబ్రేట్ చేసుకోవాల్సిన క్షణాలు. కానీ మనం వాటిని "ఓకే, నెక్స్ట్" అనేసి దాటేస్తాం. దీనివల్ల ఎంత సాధించినా, లోపల ఖాళీగానే అనిపిస్తుంది, ఎందుకంటే ఆ విజయాన్ని మనసు ఎప్పుడూ "రిజిస్టర్" చేసుకోలేదు.

### పాజ్ బటన్ నొక్కడం ఒక స్కిల్

ఇక్కడ పరిష్కారం ఆశయాలను వదిలేయడం కాదు, సాధించిన విజయాలను గుర్తించి, సంతోషించే అలవాటు కూడా చేసుకోవడం. దీన్ని చిన్న రొటీన్‌గా మార్చుకోవచ్చు. ఉదాహరణకు, వారానికి ఒకసారి, ఐదు నిమిషాలు తీసుకుని, ఈ వారం మీరు సాధించిన మూడు విషయాలను రాసుకోండి, అవి చిన్నవైనా సరే. నెలకు ఒకసారి, గత ఏడాది మీరు ఎక్కడున్నారో, ఇప్పుడు ఎక్కడున్నారో పోల్చి చూసుకోండి. ఒక లక్ష్యం పూర్తయినప్పుడు, వెంటనే తర్వాతి దానికి వెళ్లకుండా, కనీసం ఒక సాయంత్రం మీకు నచ్చిన పని చేస్తూ, దాన్ని సెలబ్రేట్ చేసుకోండి. ఇలాంటి చిన్న అలవాట్లు, మీ మెదడుకు "ఇది కూడా లెక్కలోకి వస్తుంది" అనే సిగ్నల్ ఇస్తాయి.

ఇలా సాధించినవాటిని గుర్తించడం అలవాటు చేసుకుంటే, మీ రోజువారీ జీవితంలో సూక్ష్మ మార్పు కనిపిస్తుంది. ఒత్తిడి తగ్గుతుంది, "ఇంకా చాలా చేయాలి" అనే నిరంతర ఆందోళన బదులు, "ఇప్పటివరకు నేను చాలా చేశాను" అనే భరోసా కలుగుతుంది. నిద్ర మెరుగుపడుతుంది. తలలో "ఏం సాధించలేదు" అనే ఆలోచనల రొద తగ్గుతుంది. చుట్టూ ఉన్నవారితో సంబంధాలు మెరుగవుతాయి. తర్వాతి లక్ష్యం వెనుక పరుగెత్తుతూ, ప్రస్తుత క్షణంలో ఉన్నవారిని పట్టించుకోకుండా ఉండరు. ముఖ్యంగా, మీ ఆశయాలపట్ల మీ ఉత్సాహం కూడా నిలకడగా ఉంటుంది, ఎందుకంటే బర్న్‌అవుట్ అయ్యే ప్రమాదం తగ్గుతుంది కనుక.

### చివరిగా ఒక మాట

జీవితం ఒక రేస్ కాదు, ఒక ప్రయాణం. ప్రతి మైలురాయి దగ్గర ఒక్క క్షణం ఆగి, వెనక్కి తిరిగి "అరే, ఇంత దూరం వచ్చానా!" అని చూసుకోవడం బలహీనత కాదు, ముందుకు తీసుకెళ్లే ఇంధనం. ఎప్పుడూ ఇంకా కావాలని పరుగెత్తేవాడికి గమ్యం ఎప్పటికీ దూరంగానే ఉంటుంది, కానీ మార్గం మధ్యలో సాధించినవాటిని ఆస్వాదించేవాడికి ప్రతి అడుగూ విజయమే!

# కుటుంబాలు.. అప్పుల పాలు!!



భారత ఆర్థిక వ్యవస్థ గురించి రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఇచ్చిన ఆర్థిక స్థిరత్వ నివేదిక రెండు ముఖాలను చూపిస్తోంది. ఒకవైపు, బ్యాంకింగ్ వ్యవస్థ దశాబ్దాల్లోనే అత్యంత ఆరోగ్యకరమైన స్థితిలో ఉంది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 2026 మార్చినాటికి 1.8 శాతానికి తగ్గాయి, బ్యాంకు రుణ వృద్ధి 11 నుంచి 14.5 శాతానికి పెరిగింది. మరోవైపు, అదే నివేదిక కొన్ని ప్రమాదకర సంకేతాలనూ వెలుగులోకి తెచ్చింది. వాటిలో అత్యంత ముఖ్యమైనది కుటుంబాల అప్పుల పెరుగుదల. 2025 సెప్టెంబర్ నాటికి దేశంలో కుటుంబాల అప్పు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 45.5 శాతానికి చేరింది. ఇదే నివేదిక గత నివేదికలో, 2025 మార్చినాటికి ఇది 41.3 శాతంగా ఉండగా, ఐదేళ్ల సగటు 38.3 శాతమే. 2018-19లో ఇది సుమారు 33 శాతంగా ఉండేది. అంటే, కేవలం ఐదేళ్లలోనే కుటుంబాల అప్పు జీడీపీలో పదిపాయింట్లకు పైగా పెరిగింది. ఈ సంఖ్య ఒక్కటే చూస్తే, అభివృద్ధి చెందిన అనేక దేశాలతో పోలిస్తే భారత్ పరిస్థితి ఇంకా మెరుగ్గానే ఉందని, చాలా సమకాలీన వర్ధమాన ఆర్థిక వ్యవస్థల కంటే తక్కువ స్థాయిలోనే ఉందని ఆర్బీఐ స్వయంగా అంగీకరిస్తుంది. కాబట్టి ఇది తక్షణ సంక్షోభ సూచన కాదు. కానీ ఆందోళన కలిగించే అంశం అప్పు పరిమాణం కంటే, దాని స్వభావంలో వస్తున్న మార్పు. ఆర్బీఐ నివేదిక ప్రకారం, 2026 మార్చినాటికి కుటుంబాల మొత్తం రుణాల్లో గృహేతర రిటైల్ రుణాల వాటా 58.4 శాతానికి చేరింది. వినియోగ రుణాలు ఇప్పుడు కుటుంబ రుణాల్లో దాదాపు సగాన్ని ఆక్రమిస్తున్నాయి. ఈ ధోరణి గృహ, వ్యవసాయ, వ్యాపార రుణాలకంటే వేగంగా పెరుగుతోంది.

ఈ మార్పు ఎందుకు ముఖ్యమో అర్థం చేసుకోవడానికి, ఒక సాధారణ తేడాను గమనించాలి. గృహ రుణం తీసుకున్నప్పుడు, ఆ డబ్బుతో ఒక ఆస్తి సమకూరుతుంది, ఆ ఆస్తే రుణానికి భద్రతగా ఉంటుంది. కానీ వ్యక్తిగత రుణం, క్రెడిట్ కార్డ్ బకాయి, గృహోపకరణాల కొనుగోలుకు తీసుకునే రుణం వంటివి పూర్తిగా భవిష్యత్ ఆదాయంపైనే ఆధారపడతాయి. జీతం ఆగిపోతే, ఉద్యోగం పోతే, చిన్న వ్యాపారం దెబ్బతింటే, ఈ రుణాలకు మరే రక్షణా ఉండదు. నేటి గణాంకాలు ఇంకా ఒత్తిడిని చూపడం లేదన్నది నిజమే. 2026 మార్చి నాటికి సురక్షిత రిటైల్ రుణాల్లో స్థూల నిరర్థక ఆస్తులు 0.7 శాతం, అసురక్షిత రిటైల్ రుణాల్లో 1.7 శాతం మాత్రమే. కానీ అప్పు పెరిగే కొద్దీ, ఆదాయం పెరగకపోతే, ఈ సంఖ్యలు ఎంతకాలం ఇలాగే ఉంటాయన్నది ప్రశ్న! ఇక్కడ మరో ఆసక్తికరమైన, ఆందోళనకరమైన పరిణామం.. బంగారు రుణాల అనూహ్య వృద్ధి. గృహేతర రిటైల్ రుణాల్లో ఇప్పుడు అతిపెద్ద వర్గంగా మారిన బంగారు రుణాలు, 2024 మార్చి నుంచి ఏటా సగటున 42.4 శాతం వృద్ధితో పెరుగుతున్నాయి. 2026 మే నాటికి వీటి బకాయి మొత్తం రూ.5.14 లక్షల కోట్లకు చేరింది. బంగారం ధరలు పెరగడంతో, ప్రస్తుతానికి తాకట్టు పెట్టిన బంగారం విలువ రుణాలకు బలాన్నిస్తోంది. కానీ బంగారం ధరల్లో ఒక్కసారిగా తీవ్ర తగ్గుదల వస్తే, ఆ రక్షణ బలహీనపడుతుంది. ఒక సామాన్య కుటుంబం తమ ఇంట్లోని బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం, తరచూ అత్యవసర అవసరాల కోసమే జరుగుతుంది. ఇది కుటుంబాల ఆర్థిక భద్రత ఎంత బలహీనంగా ఉందో కూడా సూచిస్తుంది. అలాగే, ఫిన్‌టెక్ సంస్థల రుణ పుస్తకంలో 70 శాతానికి పైగా అసురక్షిత రుణాలేనని, బ్యాంకులు తమ రిటైల్ పోర్ట్‌ఫోలియోలను విస్తరించుకునేందుకు బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు) ఇచ్చిన రుణాలను కొనుగోలు చేస్తున్నాయని గత ఎడిషన్ నివేదికలో ఆర్బీఐ హెచ్చరించింది.

ఈ నివేదికపై విశ్లేషకుల విమర్శ కూడా గమనార్హం. జాతీయ స్థాయిలో కుటుంబ రుణ నిష్పత్తి నిర్వహించదగిన స్థాయిలోనే ఉన్నప్పటికీ, ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలు తిరిగి చెల్లింపులో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుండవచ్చు. ఎందుకంటే, ఒక కుటుంబం వివిధ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, క్రెడిట్ కార్డులు, రుణ యాప్‌లు, అనధికారిక రుణదాతల నుంచి తీసుకున్న మొత్తం రుణాన్ని ఒకేచోట చూపే వ్యవస్థ సమగ్రంగా లేదు. ఫలితంగా, ప్రతి రుణదాత ఆ రుణగ్రహీతను అర్హుడిగానే పరిగణించవచ్చు, వాస్తవానికి ఆ కుటుంబం మొత్తం అప్పుల భారం భరించలేని స్థాయికి చేరినా. భారత్ వంటి దేశంలో, కుటుంబాల ఆదాయం పెరుగుదల రుణాల వృద్ధి వేగంతో సమానంగా లేకపోవడం ఇక్కడ అసలు ప్రమాదం. అప్పు తీసుకుని వినియోగం పెంచడం, తాత్కాలికంగా ఆర్థిక వ్యవస్థకు ఊపునివ్వవచ్చు. పండుగ సీజన్లలో కొనుగోలు పెరగడం, గృహోపకరణాల అమ్మకాలు పెరగడం దీనికి సూచనలు. కానీ ఈ వృద్ధి అప్పుల పునాదిపై నిలబడి ఉంటే, అది దీర్ఘకాలంలో నిలకడగా ఉండదు. ఆదాయ వృద్ధి, ఉద్యోగ కల్పన, వేతనాల పెరుగుదల –ఇవే కుటుంబాల తిరిగి చెల్లించే సామర్థ్యానికి అసలైన ఆధారం. వీటిపై ఆధారపడకుండా, కేవలం సులభంగా దొరికే రుణాలపైనే వినియోగం ఆధారపడితే, ఆర్థిక మందగమనం ఎదురైనప్పుడు ఆ ప్రభావం లక్షలాది కుటుంబాలపై ఒకేసారి పడుతుంది. ఈ నివేదికలో ఆర్బీఐ మరికొన్ని ముప్పులనూ గుర్తించింది. కృత్రిమ మేధతో కూడిన సైబర్ దాడులను సర్వే చేసిన బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు అగ్రశ్రేణి ముప్పుగా పేర్కొన్నాయి. కరెంట్-సేవింగ్స్ ఖాతాల నుంచి టర్మ్ డిపాజిట్లవైపు మళ్లడం బ్యాంకుల లాభదాయకతపై ఒత్తిడి తెస్తోంది. ప్రపంచ అస్థిరత, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, ముడిచమురు ధరలు కూడా ప్రమాదాలే. అయినప్పటికీ, కుటుంబాల అప్పు సామాన్యుల జీవితాలకు నేరుగా సంబంధించినది కాబట్టి ప్రత్యేక దృష్టికి అర్హమైనది.

ఈ పరిస్థితికి పరిష్కారమేమిటి? మొదటిది, రుణ సమాచారంలో పారదర్శకత పెంచడం. ప్రతి కుటుంబం మొత్తం అప్పును ఒకేచోట చూపే సమగ్ర క్రెడిట్ సమాచార వ్యవస్థను బలోపేతం చేయడం, తద్వారా రుణదాతలు అతిగా రుణాలివ్వకుండా నియంత్రించడం. రెండవది, ఆర్థిక అక్షరాస్యతను పెంచడం. రుణం తీసుకోవడం, క్రెడిట్ కార్డు వాడకం, 'ఇప్పుడు కొను, తర్వాత చెల్లించు' పథకాలు, తక్షణ రుణ యాప్‌ల వెనుక ఉన్న ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం. మూడవది, కుటుంబాల ఆదాయ వృద్ధికి దోహదపడే ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, వేతన పెరుగుదల విధానాలకు ప్రాధాన్యమివ్వడం. నాల్గవది, రుణదాతలు, ముఖ్యంగా కొత్తతరం ఫిన్‌టెక్ సంస్థలు, అసురక్షిత రుణాల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించేలా పర్యవేక్షణను కఠినతరం చేయడం. ఆర్బీఐ ఇప్పటికే తన నివేదికలో బ్యాంకింగ్ వ్యవస్థ దృఢంగా ఉందని భరోసా ఇస్తూనే, భవిష్యత్ ఒత్తిడి సూచనలపై హెచ్చరిక ఇచ్చింది. ఈ హెచ్చరికను నిర్లక్ష్యం చేయకుండా, ప్రభుత్వం, రుణ సంస్థలు, కుటుంబాలు అందరూ తమ తమ స్థాయిలో బాధ్యత వహించాల్సిన సమయమిది. ఎందుకంటే, అప్పు ప్రమాదం అనేది ఒక్కసారిగా పేలే బాంబులా కాకుండా, నెమ్మదిగా పెరిగే ఒత్తిడిలా ఉంటుంది, అది బయటపడేసరికి నష్టం జరిగిపోయి ఉంటుంది. అందుకే ముందే జాగ్రత్త పడటం, ఆర్థిక నియంత్రణ, పొదుపు అలవాటు, అవసరానికి మించి అప్పు తీసుకోకపోవడం.. ఇవే భారత్‌లో ప్రతి కుటుంబం పాటించాల్సిన ముఖ్య సూత్రాలు! ■



ఉన్నతమైన వ్యక్తిత్వం ఉన్నవారికి ఇతరుల ప్రశంసలు, గుర్తింపు లేదా మెప్పు పొందాలనే ఆరాటం ఉండదు. వారు ఇతరులతో ఎప్పుడూ పోల్చుకోరు, పోటీపడరు, అసూయ పడరు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా, ఇతరులపై ద్వేషాన్ని పెంచుకోకపోవడమే వారి గొప్పతనం. చప్పట్లు ఆగిపోయినా, పోలికల రొద వినిపించకపోయినా, తన దారిలో తాను ప్రశాంతంగా నడిచేవాడే నిజమైన ఉన్నతుడు. అలాంటివారు ఎదుటివారి వెలుగును చూసి తమ దీపాన్ని ఆర్పేసుకోరు, తమ నీడను చూసి ఇతరులను నిందించరు. ద్వేషం అనే బరువు లేనివాడే ఎంత దూరమైనా తేలికగా ప్రయాణించగలడు.

-మహాదేవ

## వింతల్లో వింతలు

### స్ప్రే క్యాన్‌లో 'స్మోక్ గ్రెనేడ్'




న్యూయార్క్‌లోని వాటర్‌టౌన్ ఎయిర్‌పోర్టులో ఎక్స్‌రే స్క్రీన్‌పై ఒక ఏరోసోల్ డబ్బా అనుమానాస్పదంగా కనిపించింది. టీఎస్ఏ అధికారిణి యెసేనియా అల్వారెజ్‌కు "మనసు మంచి సంకేతం ఇవ్వలేదు". బ్యాగ్ సైడ్ పాకెట్‌లోని ఆ డబ్బా తెరిచి చూస్తే, లోపల ఉపయోగించేసిన ఎం18 స్మోక్ గ్రెనేడ్! ఇదేంటని అడిగితే, ప్రయాణికుడు "అది అక్కడుందని మర్చిపోయాను" అని చెప్పాడు. కానీ బ్యాగ్‌లో ఉన్నవి కొన్ని వస్తువులే, అంత చిన్న బ్యాగ్‌లో గ్రెనేడ్ మర్చిపోవడం విచిత్రమని అధికారులు నవ్వుకున్నారు. నిపుణులు పరిశీలించి అది లైవ్ కాదని తేల్చారు. అయినా ఖాళీ గ్రెనేడ్లు కూడా చెక్‌పాయింట్ దాటవని టీఎస్ఏ తన చర్యతో ఒక హెచ్చరిక చేసింది.

# ఓటీటీలోకి సూరి 'మందాడి'.. ఎప్పుడంటే?




తమిళ నటుడు సూరి, సుహాస్ ప్రధాన పాత్రల్లో నటించిన గ్రామీణ క్రీడా నేపథ్య చిత్రం 'మందాడి'. మతిమారన్ పుగళంది దర్శకత్వం వహించిన సినిమా థియేటర్లలో మంచి విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా సూరి కెరీర్‌లో తొలి రూ.100 కోట్ల గ్రాస్ సాధించిన చిత్రంగానిలిచి రికార్డు సృష్టించింది. థియేట్రికల్ రన్‌పూర్తిచేసుకున్న ఈసినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. 'మందాడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న నెట్‌ఫ్లిక్స్.. అక్టోబర్ 8నుంచి సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. తెలుగు, తమిళంతోపాటు హిందీ సహా పలు భాషల్లో ఈచిత్రం అందుబాటులోకి రానుంది. గ్రామీణ క్రీడ, భావోద్వేగాలు, మానవ సంబంధాలను మేళవించిన కథాంశంతో తెరకెక్కిన 'మందాడి'థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఓటీటీలోనూ అదే స్థాయిలో స్పందన వస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. చిత్రానికి జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు. ఎల్రెడ్‌కుమార్, వెట్రి మారన్ సంయుక్తంగా నిర్మించిన సినిమాలో సత్యరాజ్, మహిమా నంబియార్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సూరి అభిమానులతోపాటు గ్రామీణ నేపథ్య చిత్రాలను ఇష్టపడే ఓటీటీ ప్రేక్షకులకు 'మందాడి' మరో ఆసక్తికరమైన ఎంపికగా మారనుంది.

# 'క'.. ఈసారి 'రియాలిటీ'!



యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లోనే ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న కెఎ13 సినిమాకు ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. 'క' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత ఆయన నుంచి వస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు 'రియాలిటీ' అనే అర్థవంతమైన టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ మేకర్స్ తాజాగా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకు హీరోగా నటించడంతోపాటు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను కూడా కిరణ్ అబ్బవరమే చేపట్టడం విశేషం. జాయ్ ఫిలింస్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి భారీబడ్జెట్‌తో నిర్మిస్తున్న చిత్రానికి సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉండగా.. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. తాజాగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌లో కిరణ్ 'ఆనందం' అనే బాధ్యతగల యువకుడి పాత్రలో కనిపించారు.

'ఆనందం హోటల్' నిర్వహిస్తూ.. కష్టమర్లకు ప్రేమగా భోజనం వడ్డించడంలోనే సంతృప్తిని పొందే వ్యక్తిగా ఆయన పాత్రను పరిచయం చేశారు. కుటుంబంపై ఉన్న అప్పులన్నీ తీర్చినప్పుడే తనకు నిజమైన ఆనందం కలుగుతుందని స్నేహితులతో చెప్పే డైలాగ్ ఆకట్టుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి అప్పడాలు వత్తుతూ కనిపించే సన్నివేశాలు మధ్యతరగతి కుటుంబ జీవనశైలిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ చిత్రంలో దేవిక భట్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శరత్ కుమార్, సాయి కుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ, సుదర్శన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిత్రానికి విశ్వాస్ డేనియల్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

'భజగోవిందం' ట్రాక్ గ్లింప్స్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి 'రియాలిటీ'ని డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# శర్వా.. క్లైమాక్స్‌లో స్పెషల్ స్టంట్స్!

దర్శకుడు శ్రీను వైట్ల, హీరో శర్వానంద్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'జార్జ్ క్రిష్'. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు ఆసక్తిని పెంచుతోంది. ఈ నెల రెండో వారంలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో క్లైమాక్స్ సీక్వెన్స్‌ను షూట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్లైమాక్స్ కోసం కొన్ని స్పెషల్ స్టంట్స్‌ను ప్లాన్ చేశా రట. శర్వానంద్‌పై ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించ నున్నట్లు సమాచారం. క్లైమాక్స్ షూట్ పూర్తయిన వెంటనే శర్వానంద్‌పై ఓ స్పెషల్ సాంగ్‌ను కూడా చిత్రీకరించనున్నారట. ఈపాట కోసం ప్రత్యేకంగా మరో సెట్‌ను నిర్మిస్తున్నట్టుతెలుస్తోంది. దీంతో షూటింగ్‌లో కీలకమైన భాగం త్వరలోనే పూర్తికానుంది. ఇక ఈ సినిమాలో శర్వానంద్ జూనియర్ సైంటిస్ట్ పాత్రలో కనిపించబోతున్నాడు. అతడి పాత్ర చుట్టూ సాగే డ్రామా ఆసక్తికరంగా ఉండటంతోపాటు.. సినిమాలోని పలు ఎపిసోడ్స్ ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంటాయని టాక్. హీరోయిన్ మానస వారణాసితో శర్వానంద్ లవ్ ట్రాక్ కూడా ట్రెండీగా, ఫన్‌ఫుల్‌గా సాగుతుందని తెలుస్తోంది. అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మరి శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో శర్వా ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో చూడాలి.




# సమంత సూటి ప్రశ్నలు!



నటి సమంత రూత్ ప్రభు మరోసారి సామాజిక అంశంపై తన గళాన్ని వినిపించారు. మహిళల విషయంలో సమాజం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ప్రశ్నిస్తూ ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. లింగ వివక్ష, పురుషాధిక్యత, బాధితులను నిందించే ధోరణి వంటి అంశాలను ప్రస్తావిస్తూ.. మార్పు రావాల్సిన అవసరాన్ని సమంత తన సందేశం ద్వారా గుర్తుచేశారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో 'మనం ఇప్పటికీ మార్పు తీసుకురాగలం' అనే ఆలోచనతో కూడిన సందేశాన్ని పంచుకున్న సమంత.. సమాజంలో మహిళల విషయంలో కనిపిస్తున్న కొన్ని వైరుధ్యాలను ఉదాహరణలుగా ప్రస్తావించారు. సెక్స్ వర్కర్లను మాత్రమే తప్పుపడుతూ.. వారి వద్దకు వెళ్లే క్లయింట్లను ఎందుకు ప్రశ్నించరని నిలదీశారు. అలాగే ఒంటరి తల్లులపై విమర్శలు చేసే సమాజం.. పిల్లల బాధ్యతను విస్మరించే తండ్రులను మాత్రం అదేస్థాయిలో ఎందుకు ప్రశ్నించదని ప్రశ్నించారు. అత్యాచార ఘటనల విషయంలోనూ సమాజం అనుసరిస్తున్న వైఖరిపై ఆమె సందేశం ద్వారా ప్రశ్నలు లేవనెత్తారు. నేరానికి పాల్పడిన వ్యక్తిని ప్రశ్నించాల్సింది పోయి.. బాధితురాలి దుస్తులు, ప్రవర్తన, బయటకు వెళ్లిన సమయం వంటి అంశాలపై చర్చించడం ఎందుకని ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అంతేకాదు.. తప్పు చేసిన వ్యక్తులను నిలదీయకుండా, ఆ తప్పులను బయటకు తీసుకొచ్చి మాట్లాడేవారినే నిందించే పరిస్థితిపైనా ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరినీ ప్రత్యేకంగా ప్రస్తావించకుండా సమాజంలో ఉన్న ద్వంద్వ ప్రమాణాలను ప్రశ్నించిన సమంత పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. మహిళల ప్రవర్తనను మాత్రమే కాకుండా.. పురుషుల బాధ్యత, వ్యవస్థలోని లోపాలు, బాధితులపట్ల వ్యవహరించే తీరుపైనా సమానంగా ప్రశ్నలుండాలని ఆమె సందేశం సూచిస్తోంది.

## ఫొటో స్టార్!



యశశ్రీ రావ్

# విజయ్.. ఈసారి ఫుల్ ఎమోషన్!



రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన'పై భారీ అంచనాలున్నాయి. ఈ సినిమాలో విజయ్ తన కెరీర్‌లో ఇప్పటివరకు చేయని భిన్నమైన పాత్రలో కనిపించబోతున్నాడని టాక్ వినిపిస్తోంది. రెగ్యులర్ మాస్ హీరో ఇమేజ్‌కు భిన్నంగా.. భావోద్వేగాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న పాత్రలో విజయ్ కనిపిస్తాడట. ముఖ్యంగా ఫాదర్-సన్ ఎమోషన్ చుట్టూ సాగే సన్నివేశాలు సినిమాలో కీలకంగా ఉంటాయని తెలుస్తోంది. ఇక సెకండాఫ్‌లో కథ ఒక్కసారిగా యాక్షన్-ఎమోషన్ మోడ్‌లోకి వెళ్తుందట. విజయ్ పాత్రకు సంబంధించిన ఫ్లాష్‌బ్యాక్‌ను కూడా సెకండాఫ్‌లోనే రివీల్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. ఈ ఫ్లాష్‌బ్యాక్‌లో విజయ్ పాత్ర చుట్టూ భారీ యాక్షన్ డ్రామా ఉంటుందట. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉందట. మరోవైపు సీనియర్ హీరో రాజశేఖర్ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన పాత్రతో పాటు లుక్ కూడా ఇప్పటివరకు చూడని విధంగా కొత్తగా ఉంటుందని టాక్. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండకు జోడీగా కీర్తి సురేశ్ నటిస్తోంది. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలున్నాయి. విజయ్ మాస్ ఇమేజ్‌కు ఎమోషనల్ టచ్‌ను జోడించిన సినిమా ప్రేక్షకులను ఏ స్థాయిలో మెప్పిస్తుందో చూడాలి.

# వెంకీ సినిమాలో ఆ హీరో.. ఎవరో?

విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో అనిల్ రావిపూడి తెంకెక్కిస్తున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ఓ సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్ ఉండబోతుందని.. అదే ఓ కీలకమైన గెస్ట్‌రోల్ అని టాక్. మరి ఆ సర్‌ప్రైజ్ పాత్రలో కనిపించబోయే హీరో ఎవరు? ఆయన ఎలాంటి పాత్రలో కనిపించనున్నారు? అనేదిఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ గెస్ట్ రోల్ ఫ్యాన్స్‌ను థ్రిల్ చేసేలా ఉంటుందని సమాచారం. ఇక ఈ సినిమాలో వెంకటేష్ అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. దీనికి పూర్తి భిన్నంగా కళ్యాణ్‌రామ్ లుక్‌ను డిజైన్ చేసినట్టు టాక్. వీరిద్దరి పాత్రలు, లుక్స్ మాత్రమే కాకుండా కథ కూడా చాలా ప్రత్యేకంగా ఉంటుందని సమాచారం. సినిమాలో కీర్తి సురేశ్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. సాహు గారపాటి నిర్మిస్తున్న చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే మూడు ట్యూన్స్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. 'జనవరి 12 విడుదల' అనే టైటిల్‌ను ఖరారు చేసిన ఈ సినిమాను నవంబర్‌లోపు పూర్తి చేయాలని దర్శకుడు అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నారట. మరి సినిమాలోని ఆ సర్‌ప్రైజ్ గెస్ట్ ఎవరనేది ఎప్పుడు రివీల్ చేస్తారో చూడాలి.

